


ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మెదక్
20
సోమవారం 1 జనవరి 2018





కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థులు

కొత్త కోలాహలం..

- 2017కు బైబై... 2018కి వెల్‌కం
- అంబరాన్నంటిన న్యూఇయర్ వేడుకలు
- అర్ధరాత్రి వరకు కిటకిటలాడిన బేకరీలు, మద్యం దుకాణాలు
- విందులు, చిందులతో యువత హల్‌చల్
- శుభాకాంక్షలు తెలుపుకున్న జిల్లా ప్రజలు
- సందడిగా మారిన పట్టణాలు

5

జిల్లా వ్యాప్తంగా 2018 నూతన సంవత్సర ఆహ్వాన వేడుకలు అంబరాన్నంటాయి. యువతీ, యువకులు ఆదివారం 31 డిసెంబర్‌ను ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. కొత్త సంవత్సర వేడుకల్లో నృత్యాలతో హంగామా చేశారు. అర్ధరాత్రి 12 గంటల తర్వాత ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ కేక్‌ను కట్ చేశారు. జిల్లా కేంద్రంతో పాటు తూప్రాన్, రామాయంపేట, నర్సాపూర్ తదితర పట్టణాలు కొత్త సంవత్సరం వేడుకలతో కోలాహలంగా మారాయి.



విద్యార్థులకు కొత్త కానుక

- నేటి నుంచి మారనున్న మెనూ
- నెలలో ఐదుసార్లు చికెన్, రెండుసార్లు మటన్
- ఇక మటన్, నెయ్యితో భోజనం
- కేజీబీవీ, గురుకుల, మోడల్ స్కూళ్లలో అమలు
- జిల్లాలో 28 పాఠశాలల విద్యార్థులకు ప్రయోజనం

5లో



కస్తూర్బా విద్యాలయంలో భోజనం చేస్తున్న విద్యార్థినులు (ఫైల్)

నవ సంకల్పానికి నాంది పలుకుదాం

2018లో చేపట్టే కార్యక్రమాలపై ప్రముఖుల అభిప్రాయాలు

కాలం చేసిన గాయాల్ని మాన్పే శక్తి ఒక్క కాలానికి మాత్రమే ఉంది. గతేడాది ఎదురైన కష్టాలు, కన్నీళ్లను తుడిచేస్తూ.. కొత్త ఆశలకు జీవం పోసేలా నూతన సంవత్సరం ముందుకు సాగాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. 2017కు వీడ్కోలు పలికిన జిల్లా వాసులు ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో కొత్త యేడాదికి స్వాగతం పలుకుతున్నారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలపై ప్రజాప్రతినిధులు, అధికారులు వారి ఆలోచనలను 'ఆంధ్రజ్యోతి'తో పంచుకున్నారు.

5లో

చర్చనీయాంశంగా మారిన
'తెరవెనుక కుట్ర' కథనం

కౌడిపల్లి, డిసెంబరు 31: తిమ్మాపూర్‌లో 'కంటికి కనిపించని తెరవెనుక కుట్ర' అనే పేరున ప్రచురించిన కథనం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. ఆదివారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో పతాక శీర్షికన ప్రచురించిన తెరవెనుక కుట్ర అనే కథనంపై అధికారులు, ప్రజాప్రతినిధులు, సామాన్య ప్రజల్లో సైతం చర్చనీయాంశంగా మారింది. రాజకీయ నాయకుల స్వార్థపూరిత విధానాలను కళ్ల ముందు ఉంచిన ఆంధ్రజ్యోతి ప్రచురించిన వార్త అభినందనీయమని అన్ని వర్గాల ప్రజలు కొనియాడారు. అదేవిధంగా కౌడిపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కొందరు ఆంధ్రజ్యోతి దినపత్రిక కథనాన్ని జిరాక్స్ కాపీలు చేసి బాధిత రైతులకు పంపిణీ చేశారు. తెరవెనుక కుంటలో 30ఏళ్లుగా సాగు చేస్తున్న 28గుంటల విషయాన్ని పత్రికలో ప్రచురించడం అభినందనీయమని దళిత కుటుంబాలకు చెందిన నీరుడి పోచయ్య, నీరుడి శేఖులుతో పాటు మండల పరిధిలోని ఎమ్మార్పీఎస్ నేతలు వార్త కథనాన్ని అభినందించారు. బాధిత దళితులకు న్యాయం జరిగే వరకు నియోజకవర్గం, జిల్లా స్థాయిలో ఆందోళనలు ఉధృతం చేస్తామని పలు దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు.

పద్మాదేవేందర్‌రెడ్డితో
టీఆర్ఎస్ నాయకుల సమావేశం

▸▸ **పార్టీలో జరుగుతున్న పరిణామాలపై చర్చ**

నర్సాపూర్, డిసెంబరు31: నర్సాపూర్ నియోజకవర్గంలోని టీఆర్ఎస్ పార్టీలో ఈ మధ్య జరుగుతున్న పలు పరిణామాలపై పలువురు టీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఉప సభాపతి పద్మాదేవేందర్‌రెడ్డితో ఉదయం హైదరాబాద్‌లోని ఆమె స్వగృహంలో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, టీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మురళీధర్ యాదవ్, రాష్ట్ర నాయకుడు కిషన్‌రెడ్డి కూడా హాజరైనట్లు తెలిసింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఈ మధ్య పార్టీలో నాయకుల మధ్య కొనసాగుతున్న విబేధాలతో పాటు నియోజకవర్గ ఇన్‌చార్జి ఉమ్మన్నగారి దేవేందర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కార్యకర్తల అసంతృప్తిపై ఈ సందర్భంగా ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిసింది. కాగా అంతకుముందు మంత్రి హరీశ్‌రావును కూడా కలువడానికి ఆయన స్వగృహానికి వెళ్లినా, ఆయన అందుబాటులో లేకపోవడంతో ఉప సభాపతితో సమావేశమైనట్లు తెలిసింది. త్వరలోనే హరీశ్‌రావు, పద్మాదేవేందర్‌రెడ్డి నర్సాపూర్ నియోజకవర్గానికి వచ్చి పార్టీ నాయకులతో సమావేశమై ఇక్కడ నాయకుల మధ్య నెలకొంటున్న విబేధాలను తొలగించడానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది.

విశ్వవ్యాప్తంగా జరుపుకునే
ఒకే ఒక పండుగ నూతన సంవత్సరం



కొమురవెల్లి రూరల్: కొత్తసంవత్సరం కొత్త ఆశలతో, కొంగొత్త ప్రణాళికలతో మరోమారు ముందుకు వచ్చింది.పాత సంవత్సరంలోని తప్పులను సవరించడానికి, 2018 ప్రారంభమయింది. పన్నెండు నెలల వయసున్న 2017కు వీడ్కోలు పలుకుతూ నవ ఆంగ్ల సంవత్సరం పురుడు పోసుకుంది. ప్రాంతాలు, రాష్ట్రాలు, జాతులు, మతాల ఆధారంగా నూతన సంవత్సరాలు విడివిడిగా ఉన్నా ఈ ఆంగ్ల నూతన సంవత్సర వేడుక మాత్రం ప్రపంచవ్యాప్తంగా అంగరంగవైభవంగా జరుపుకోవడానికి రంగం సిద్ధమైంది. క్రీస్తుశకం 1600 సంవత్సరంలో స్కాట్లాండ్ మొట్ట మొదటిసారిగా ఈ వేడుకను నిర్వహించింది. అది మొదలు ప్రపంచవ్యాప్తంగా ప్రతియేటా ఈ ఉత్సవం వైభవంగా నిర్వహిస్తున్నారు. సరిగ్గా మధ్య రాత్రి పన్నెండు గంటలకు, రంగురంగుల దీపకాంతులు వెదజల్లే బాణసంచా పేల్చి, సన్నిహితులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కొత్త సంవత్సరానికి స్వాగతం పలకడం సంప్రదాయంగా వస్తోంది. కొత్త క్యాలెండర్ ప్రారంభమయ్యే ఈ సంవత్సరానికి సంబంధించిన కొన్ని విశేషాలు చూద్దాం

▸▸ మొదట తయారుచేసిన క్యాలెండర్‌లో 304 రోజులు పదినెలలుగా విభజింపబడి ఉండేవి. అవి మార్టియస్, ఏప్రిలిస్, మేలిస్, జూనియస్, క్వింటిలిస్, సెక్సిటిలిస్, సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్, డిసింబర్. జనవరి,మార్చి నెలలను ఆ తరువాత కలిపారు.

▸▸ రోజులు, వారాలు, నెలలను గురించిన సమాచారాన్ని అందించే క్యాలెండర్ అనే పదం రోమన్ పదానికి పిలవడం, నమోదు చేయడం అని అర్థం. చంద్రుని ఆగమనాన్ని ఆధారంగా చేసుకొని కాలెండర్ తయారుచేసారనేది ఒక నమ్మకం.

▸▸ అదనంగా వచ్చే రోజును సవరించడానికి ఆగస్టస్ అనే వ్యక్తి ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి ఫిబ్రవరిలో 29రోజులను చేర్చి, లీపు సంవత్సరంగా పేరు పెట్టాడు.

▸▸ రెండు తలలు గల జానస్ అనే రోమన్ దేవుడిని గుర్తు చేస్తూ జనవరి, ఫిబ్రూ అనే పండగ జరిగే సమయం కనుక ఫిబ్రవరి, మార్స్ అనే దేవత ప్రీతికరం కాబట్టి మార్చ్, తెరుచుకొను అనే అర్థాన్నిచ్చే అపిరైర్ అనే లాటిన్ పదం భూమికగా ఏప్రిల్, మయా అనే రోమన్ దేవత పేరు మీద మే, జీవించాలని ఆశీర్వదించే జునో అనే దేవత గుర్తుకోసం జూన్, జులై, ఆగస్టస్ అనే రాజు జ్ఞాపకార్థం ఆగస్ట్, రోమన్ భాషలో అంకెలైన సెప్టమ్, ఆక్టో, నోవెమ్, డీసెమ్ అనే పదాల మీదుగా సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్, డిసెంబర్ లుగా సంవత్సరంలోని నెలలకు పేరుపెట్టారు.

▸▸ గ్రహాలస్థితిని అనుసరించి నెలలోని వారాలకు పేరు పెట్టడం జరిగింది. సూర్యుడి రోజును సండేగా, చంద్రుడి రోజు మండేగా, అంగారకుడికి సంబంధించి ట్యూస్ డేగా,బుధుడికి సంబంధించి వెన్నస్ డేగా, గురుగ్రహానికి సంబంధించి థర్స్ డేగా, శుక్రుడికి ఫ్రై డేగా, శనికి సంబంధించి సాటర్ డేగా పిలిచారు.

▸▸ ఇంగ్లీషు క్యాలెండర్ ప్రకారం జనవరితో మొదలయ్యే నూతన సంవత్సరం, హిందూ మతానికి ఉగాదితో మొదలయ్యే చైత్రమాసంతోనూ, ముస్లిం సోదరులకు మొహర్రం నెలతోనూ ప్రారంభమవుతుంది.

▸▸ భిన్నత్వంలో ఏకత్వం ప్రదర్శించే భారతదేశంలో వేరు వేరు ప్రాంతాల్లో, వేరు వేరు సమయాల్లో, వేరు వేరు పేర్లతో నూతన సంవత్సరం ప్రారంభం కావడం విశేషం. సూర్య చంద్రుల చలనాల ఆధారంగా ఈ సమయ సందర్భాలు నిర్ణయింపబడ్డాయి.

వివిధ రాష్ట్రాల్లో
నూతన సంవత్సరాలిలా..

- ▸▸ కేరళ, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్‌ల్లో ఉగాదిగా,
- ▸▸ మహారాష్ట్ర, గోవా, కొంకణ్‌ల్లో గుడి పడ్వాగా,
- ▸▸ మణిపూర్‌లో చెవియోబాగా,
- ▸▸ కాశ్మీర్ లో నవ్‌దేశ్‌గా,
- ▸▸ జమ్ములో నవ్‌రాత్రగా
- ▸▸ సింధూలో చేటిచంద్‌గా,
- ▸▸ ఉత్తర మధ్య భారతంలో వైశాఖీగా,
- ▸▸ అస్సాంలో రంగలి బాహూగా,
- ▸▸ తమిళనాడులో చితిరాయ్ విషుగా,
- ▸▸ ఒడిస్సాలో బిషువీగా,
- ▸▸ బెంగాల్‌లో పోయిలా బోయిషక్‌గా
- ▸▸ గుజరాత్‌లో బెస్తు వారస్‌గా

దుర్గమ్మ సన్నిధిలో.. సందడి

▸▸ **ఏడుపాయల్లో పోటెత్తిన భక్తులు**

పాపన్నపేట: వనదుర్గమ్మ సన్నిధిలో డిసెంబర్ 31 సందడి నెలకొంది. 2017 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2018లోకి అడుగిడుతున్న సందర్భంగా ఆదివారం భక్తులు ఏడుపాయలకు పోటెత్తారు. ఉదయం నుంచి అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంతం కిటకిటలాడింది. మహిళలు బోనాలు సమర్పించి ఓడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకోగా మరికొందరు తలనీలాలు ఇచ్చి తమ భక్తిని చాటుకున్నారు. ఇదిలా ఉండగా డిసెంబర్ 31 వేడుకలను కూడా అమ్మవారి సన్నిధిలో జరుపుకోవడానికి భక్తులు సంసిద్ధులయ్యారు. భక్తుల రాకతో కాటేజీలన్నీ కిక్కిరిసిపోయాయి. అడుగడుగునా డేరాల్లో భక్తులు కొలువుదీరారు. డిసెంబర్ 31 సందర్భంగా విందు వినోదాల్లో భక్తులు మునిగితేలారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు.



దర్శనం కోసం బారులు తీరిన భక్తులు



అమ్మవారికి ఒడిబియ్యం సమర్పిస్తున్న భక్తులు



పూజలు అందుకుంటున్న దుర్గామాత

పురుగు మందు తాగి వ్యక్తి మృతి


మృతి చెందిన శ్రీనివాస్‌రావు

కొల్చారం, డిసెంబరు 31: మనస్థాపంతో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన కొల్చారం మండలం అంసానిపల్లిలో ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన దేవర శ్రీనివాస్‌రావు (41) గత కొన్ని నెలల నుంచి భార్యాభర్తల మధ్య తరుచూ గొడవలు కావడంతో శనివారం కోర్టుకు వెళ్లి ఇంటికి తిరిగి వచ్చిన అనంతరం శనివారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తండ్రి రామారావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

అశ్రునయనాల మధ్య దివ్య అంత్యక్రియలు

- శోకసంద్రమైన లక్ష్మీనగర్
- అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

పాపన్నపేట: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థిని దివ్య అంత్యక్రియలు స్వగ్రామమైన పాపన్నపేట మండలంలోని లక్ష్మీనగర్ గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం ముగిసాయి. దివ్య అంత్యక్రియలకు సహచర విద్యార్థులు హైదరాబాద్ నుంచి భారీగా తరలివచ్చి శోకసంద్రంలో మునిగిపోయారు. శనివారం సాయంత్రం రోడ్డుప్రమాదంలో మరణించిన దివ్యకు ఆదివారం పోస్టుమార్టం పూర్తికాగానే మృతదేహాన్ని లక్ష్మీనగర్ తీసుకువచ్చారు. ఈ అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మల్లప్ప, గ్రామస్థులు భారీ సంఖ్యలో పాల్గొని దివ్యకు కడసారి వీడ్కోలు పలికారు. కొత్త సంవత్సర వేడుకలను తల్లిదండ్రులు, సోదరితో సంతోషంగా గడపాలని స్వగ్రామానికి వచ్చిన దివ్య ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆకుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి.


దివ్య (ఫైల్ ఫొటో)


అంత్యక్రియల దృశ్యం

రోడ్డు విస్తరణలో భూమి, ఇల్లు పోతాయన్న

మనస్తాపంతో రైతు ఆత్మహత్యాయత్నం

- రైలు చక్రాల కింద చితికి పోయిన కుడి చేయి
- రోడ్డు పరిధిలోకి మొత్తం రూ.5కోట్ల విలువ చేసే ఆస్తులు
- నష్టపరిహారాన్ని నిర్ధారించని ప్రభుత్వం
- రామచంద్రాపురం మండలం ఈదులనాగులపల్లిలో ఘటన


రైతు నాయికోడి ప్రభు


ప్రభు ఇళ్లు

రామచంద్రాపురం, డిసెంబర్ 31: ఐదు కోట్ల విలువ చేసే ఆస్తులు నూతనంగా ఏర్పాటు చేస్తున్న రేడియల్ రోడ్డులో పోతున్నాయన్న మనస్థాపంతో ఓ రైతు వేగంగా వస్తున్న రైలుకు ఎదురెళ్లి ఆత్మహత్యకు యత్నించిన సంఘటన రామచంద్రాపురం మండల పరిధిలోని ఈదులనాగులపల్లి గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం. గ్రామానికి చెందిన నాయికోడి ప్రభు(50) పేయింటింగ్ పనితో పాటు స్థానికంగా వ్యవసాయ పనులు నిర్వహిస్తున్నాడు. పేదరికం కారణంగా ఉన్న ఒక్క కుమారుడిని చదువు మాన్పించి ట్రాక్టర్ డ్రైవర్‌గా పనులకు కుదిర్చాడు. కూతురు ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి విద్యను అభ్యసిస్తుంది. ప్రభుత్వం తెల్లాపూర్ గ్రామం నుంచి అవుటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ను కలుపుతూ రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం కొండకల్ గ్రామం వరకు రూ.270 కోట్లతో 180 ఫీట్ల వెడల్పుతో రేడియల్ రోడ్డు ఎక్స్‌టెన్షన్ 7ను ఏర్పాటు చేస్తుంది. రోడ్డు ఏర్పాటుకు సంబంధించి అధికారులు ఇప్పటికే సర్వేలు నిర్వహించి నక్షలు తయారు చేశారు. ప్రభు కుటుంబ సభ్యులకు గ్రామంలోని సర్వే నంబరు 137 మూడు ఎకరాల భూమి, ఒక రేకుల ఇళ్లు ఉంది. ప్రభు కుటుంబ సభ్యులకు చెందిన వ్యవసాయ భూమి ఈదులనాగులపల్లి రైల్వేస్టేషన్‌కు దగ్గర్లో ఉండటంతో ఎకరం భూమి మార్కెట్లో సుమారు మూడు కోట రూపాయల వరకు ధర పలుకుతుంది. ఇళ్ల స్థలాలు కూడా గజం రూ.8 వేల నుంచి రూ.10 వేల వరకు ధర పలుకుతున్నాయి. ఇటీవల అధికాలు రోడ్డుకు సంబంధించి హద్దులను ఏర్పాటు చేశారు. రోడ్డులోకి ప్రభు కుటుంబ సభ్యుల 1.5 ఎకరాల నుంచి 2 ఎకరాల వ్యవసాయ భూమి, ఇళ్లు, రెండు ప్లాట్లు వస్తున్నాయి. వీటి విలువ సుమారు ఐదు కోట్ల వరకు ఉంటుంది. మూడు ఎకరాల భూమిలో రెండు ఎకరాలు పోగా, ఉన్న ఎకరంలో నలుగురు అన్నదమ్ములకు ఒక్కొక్కరికి కేవలం పది గుంటలు మాత్రమే వస్తుంది. దీంతో భవిష్యత్తులో కుటుంబ పోషణ ఎలా అన్న ఆలోచనకు ప్రభు వచ్చాడు. శనివారం రాత్రి తెల్లాపూర్ వద్ద ఎదురుగా వస్తున్న రైలుకు ఎదురువెళ్లి ఆత్మహత్యకు యత్నించాడు. అదృష్టవశాత్తు ప్రభు పట్టాల బయటపడటంతో కుడి చేతిని పోగొట్టుకుని ప్రాణాలతో బయటపడ్డాడు. బాదితుడిని చికిత్స నిమిత్తం రైల్వే పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. అధికారులు రోడ్డులో భూములు కోల్పోతున్న వారికి ఎంత నష్టపరిహారం చెల్లిస్తారో అన్న విషయంలో స్పష్టత ఇవ్వక పోవడం వల్లే రైతులు ఆందోళన చెందుతున్నారని మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి.మల్లేశంగౌడ్ పేర్కొన్నారు. రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం విషయంలో ముందస్తు సమాచారం అందిస్తే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని పేర్కొన్నారు.


రోడ్డులోకి వస్తున్న ఇంటి స్థలాలు

ఉత్తమ రైతుగా నరహరిరెడ్డి



నరహరిరెడ్డిని సన్మానిస్తున్న మంత్రులు

సంగారెడ్డి రూరల్, డిసెంబరు 31 : ఉత్తమ రైతుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పి.నరహరిరెడ్డి ఎంపిక య్యారు. రైతు కుటుంబంలో జన్మించిన నరహరిరెడ్డి అన్నదాతలకు అందించిన సేవలకు గాను ఉత్తమ రైతుగా గుర్తించి అవార్డుని అంద జేశారు. ఈ మేరకు ఆయనను రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ఘనంగా సన్మానించి ఆవార్డుని అంద జేశారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవ సాయ శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర చైర్మన్ కృపాకర్‌రెడ్డి, నాయకులు వైద్యనాథ్, ఏవో ఏవిజీకే ప్రసాద్ పాల్గొన్నారు.

'స్వచ్ఛ'తకు పురస్కారం



ఢిల్లీలో కేంద్ర మంత్రిచే అవార్డు అందుకుంటున్న కలెక్టర్ భారతి (ఫైల్)

కౌడిపల్లి, డిసెంబరు 31: ఉన్నత్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని కలెక్టర్ భారతి హోళికేరి ప్రత్యేక చొరవతో జిల్లాలో విస్తృతంగా చేపట్టారు. పథకం ప్రారంభ మైన 6నెలల్లోనే భుజరంపేట గ్రామంలో 100శాతం మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేసి 2017లో న్యూఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం నుంచి స్వచ్ఛభారత్ పురస్కారాన్ని అందు కున్నారు. ఈ ఏడాది ముగుస్తున్న సంద ర్భంగా నాటి స్మృతులను గుర్తుకు తెచ్చు కుందాం. భుజరంపేటతో పాటు పంచా యతీ పరిధిలోని వెంకటాపూర్(బీ), మనం తాయిపల్లి, దంజా, ధర్మా, పీర్యా, ఎర్రమట్టి, మాణ్య గిరిజన తండాల్లో కలె క్టర్ భారతి ప్రత్యేక దృష్టి సారించారు. ఇంటింటికీ మరుగుదొడ్లు నిర్మించుకు నేలా ప్రజలకు అవగాహన కల్పింపజేశారు. ఉన్నతాధికా రుల పర్యవేక్షణలో వర్మికంపోస్ట్ పిట్స్, డంపి యార్డుల ఏర్పాటుతో సంపూర్ణ పారిశుధ్య గ్రామంగా గుర్తింపు తెచ్చారు. ఇవే కాకుండా స్వచ్ఛభారత్ కమిటీ ఏర్పాటు చేసి సర్పంచ్ కిష్టమ్మను చైర్‌పర్సన్ నియ మించారు. వారి పర్యవేక్షణలో బహిరంగ మలవిసర్జన చేసిన వారిపై రూ. 500 జరి మానా విధిస్తున్నారు. సమాచారం అందిం చిన వారికి రూ.200 నగదు బహుమతి అందజేస్తున్నట్లు పాలకవర్గం పంచాయ తీలో తీర్మానం చేశారు. ఐఐటీ ప్రొఫెసర్లు, వివిధ జిల్లాల ఉన్నతాధికారులు భుజరం పేట్ పంచాయతీని సందర్శించి ప్రజల సమష్టి కృషిని అభినందిస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

విద్యార్థులకు కొత్త కానుక

- నేటి నుంచి మారనున్న మెనూ
- నెలలో ఐదుసార్లు చికెన్, రెండుసార్లు మటన్
- ఇక నెయ్యితో భోజనం
- కేజీబీవీ, గురుకుల, మోడల్ స్కూళ్లలో అమలు
- జిల్లాలో 28 పాఠశాలల విద్యార్థులకు ప్రయోజనం



కస్తూర్బా విద్యాలయంలో భోజనం చేస్తున్న విద్యార్థినులు (ఫైల్)

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూళ్ల విద్యార్థులకు ప్రభుత్వం కొత్త సంవత్సర కానుకను ప్రకటించింది. విద్యార్థుల మెనూలో పలు మార్పులను తెచ్చింది. నెలలో ఐదుసార్లు చికెన్, రెండు సార్లు మటన్, భోజనంలో నెయ్యిని అందించనున్నది. ఆమేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ మెనూ మార్గదర్శకాలను జారీ చేశారు. కొత్త మెనూ నేటి నుంచే అమలు కానున్నది. దీంతో విద్యార్థులకు బలవర్ధకమైన పౌష్టికాహారం అందించే వీలుకలిగింది.

మెదక్ అర్బన్; డిసెంబరు 31: వసతి గృహాలు, కేజీవీబీలు, గురుకులాల్లోని విద్యార్థు లకు ఇప్పటివరకు వారానికోసారి చికెన్ పెట్టే వారు. వారంలో ఆకు కూరలు, కూరగాయాలు, పాలు, పెరుగు, పండ్లు, కోడిగుడ్డు, తదితర స్నాక్స్‌లను అందించేవారు. విద్యార్థులకు బలవ ర్ధకమైన భోజనాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధమయింది. కొత్త సంవత్సరం సందర్భంగా మెనూలో పలు మార్పులు చేసింది. చికెన్, నెయ్యితోపాటు మటన్‌తో భోజనాన్ని వడ్డించేం దుకు ఏర్పాటు చేసింది. ఇందుకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కిషన్ ఆదేశాలు జారీ చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యా లయం, మోడల్ స్కూల్, గురుకుల పాఠశాలల్లో అందరికీ ఇదే మెనూ అమలు కానున్నది.

మటన్, నెయ్యితో భోజనం

ఇప్పటివరకు విద్యార్థులకు నెలలో నాలుగు సార్లు కోడిగుడ్డు అందించేవారు. ఇకనుంచి 1, 3, 5, ఆదివారాల్లో, నెలలో రెండు బుధవారాల్లో కూడా చికెన్‌తో భోజనం వడ్డించనున్నారు. 2, 4 ఆదివారాల్లో మటన్‌తో భోజనం పెట్టనున్నారు. ఒక్కో విద్యార్థికి 40 గ్రాముల మటన్, 100 గ్రాముల చికెన్‌ను ప్రభుత్వం అందించనున్నది. ఆదివారం మినహా మిగతా రోజుల్లో నెయ్యితో భోజనం వడ్డించనున్నది. శనివారం స్వీట్లు అందిస్తారు. ఇవేకాకుండా నెలలో 8రోజులు బూస్ట్‌తో కూడిన పాలు, బోర్న్‌విటా, హార్లిక్స్, అదే విధంగా 22 రోజులపాటు రాగిమాల్ట్ ఇవ్వ నున్నారు. వీటిపాటు నిర్ణీత మెనూ ప్రకారం బ్రేక్‌ఫాస్ట్, లంచ్, సాయంత్రం స్నాక్స్, టీ, రాత్రి డిన్నర్ అందించాలని విద్యాశాఖ కమిషనర్ ఆదే శాల్లో పేర్కొన్నారు. ఇవే కాకుండా పండ్లు, మజ్జిగ, పెరుగు, ఆకుకూరలు, కూరగాయాలు నిర్ణీత మెనూలో అమలుచేయనున్నారు.

జిల్లాలో..

జిల్లాలో 15 కేజీబీలు, 7 మోడల్ స్కూళ్లు, 6 గురుకుల పాఠశాలలున్నాయి. ఇదివరకు గురు కులాలు, కేజీబీలు, మోడల్ స్కూళ్లలో వేర్వే రుగా మెనూ పాటించేవారు. ఈ జనవరి 1 నుంచి అన్నింటిలో కొత్తగా ఒకే మెనూ అమ లుకానుంది. రెండేళ్ల నుంచి వసతిగృహాల్లో సన్న బియ్యం అమలుచేస్తున్న విషయం తెలిసిందే. గతంలో విద్యార్థులు దొడ్డు అన్నం, నీళ్లచారుతో తీవ్ర ఇబ్బందులు పడేవారు. విద్యార్థుల ఇబ్బం దులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పౌష్టికా హారం అందించేందుకు ప్రత్యేక చర్యలు చేప డుతున్నది. తాజాగా కొత్త మెనూ ప్రకటించి జనవరి 1 నుంచి అమలు చేయనుంది. దీంతో విద్యార్థులకు బలవర్థకమైన పోషకాహారం అందించేం అవకాశాలున్నాయి.

బలవర్ధకమైన భోజనం అందించేందుకే కొత్త మెనూ



ప్రస్తుతం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నాం. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయంతో మరింత పుష్టికరమైన ఆహారం విద్యార్థులకు అందించే ఆవకాశాలున్నాయి. జనవరి 1 నుంచి కొత్త మెనూ అమలుకానుంది. మెనూ ప్రకారం భోజనం పెడతాం. కొత్తగా నెయ్యి, మటన్, పండ్లు అందిస్తాం.

– నాగేశ్వర్‌రావు సెక్టోరియల్ అధికారి

అభివృద్ధికి కేరాఫ్ మల్కాపూర్

- స్ఫూర్తిదాయకంగా యువకుల ఉత్సాహం
- 100వారాల స్వచ్ఛభారత్ దీక్ష పూర్తి
- మారిపోయిన గ్రామం రూపురేఖలు
- 2017లో పెరిగిన సందర్శకుల తాకిడి

2017 యాదిలో...

తూప్రాన్ రూరల్, డిసెంబరు 31: తూప్రాన్ మండలంలోని మల్కాపూర్ గ్రామం ప్రజల సమష్టి కృషి, అదికారుల ప్రోత్సాహంతో ఆదర్శంగా ఎదుగుతున్నది. గ్రామాభివృద్ధిలో యువకుల పాత్ర ఎంతో కీలకంగా పని చేస్తోంది. మేకిన్ మల్కాపూర్ యూత్ ఈ ఏడాది 100వారాల పాటు స్వచ్ఛ భారత్ దీక్షను చేపట్టి విజయవంతం చేశారు. నూరు వారాల పండుగ కార్యక్రమా నికి కలెక్టర్ భారతి హాజరై యువకు లను సన్మానించారు. రిపబ్లిక్ డే మల్కాపూర్‌కు జిల్లాస్థాయి అవార్డు దక్కింది. గ్రామాభివృద్ధికి సహకరి స్తున్న యువకులకు ఉమ్మడి జిల్లా బెస్ట్ యూత్ అవార్డు లభించింది. యువకులు సొంత ఖర్చులతో ఈ యేడు గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన ఓ దాత వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు తక్కువ ధరకు స్వచ్ఛమైన నీటిని సరఫరా చేస్తు న్నారు. ప్రజలు సేద తీర్చుకోవడానికి చక్కని రాక్ గార్డెన్ రూపు దిద్దుకుంది. అక్టోబరులో మంత్రి హరీశ్‌రావు, ఉప సభాపతి పద్మారెడ్డి, ఎంపీ ప్రభాకర్‌రెడ్డి గ్రామాన్ని సందర్శించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభో త్సవాలు చేశారు. ఈ యేడాదిలోనే కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శులు సురభి రాయ్, హిమాన్సు, సహాయ కార్యదర్శి బాల ప్రసాద్, ట్రెయినీ ఐఏఎస్ అధికారుల బృందం, ఉత్తరప్రదేశ్ ప్రత్యేక అధికారుల బృందం గ్రామాన్ని సందర్శించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి సుమారు 900 మంది సర్పంచులు, అధికారులు గ్రామాన్ని సందర్శిం చారు. జిల్లాలో బ్యాటరీతో నడిచే చెత్తబండ్లను కలెక్టర్ ఈ గ్రామం నుంచే ప్రారంభించారు. 2015లో గ్రామజ్యోతి కమిటీల ఏర్పాటుతో గ్రామం రూపురేఖలు మారడం మొదలయింది. అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ రోనాల్డ్‌రోస్ ఈ గ్రామాన్ని దత్తత తీసుకుని వరుస సమావేశాల ఏర్పాటుతో ప్రజల్లో మార్పు తెచ్చారు. ప్రజ లంతా కలిసి మిషన్ భగీరథ కార్యక్రమం కింద శ్రమదానంతో ఊరంతా ఒక్కరోజులోనే పైపులు వేసి ఇంటింటికీ నల్లా కనెక్షన్లను ఇచ్చారు. ఇంటింటికీ వ్యక్తిగత మరుగుదొడ్లను, ఇంకుడు గుంతలను నిర్మించుకోవడంలో ఆదర్శంగా నిలి చారు. గ్రామంలో సోలార్ వీధిలైట్లు ఏర్పాట య్యాయి. హరితహారం కింద ఒకే రోజు లక్ష మొక్కలను నాటారు. గ్రామంలోని యువకులు ఏకమై మేకిన్ మల్కాపూర్ సంఘంగా ఏర్పాట య్యారు. మరుగుదొడ్లను వినియోగించుకోవ డంపై ప్రజల్లో చైతన్యం కల్పించారరు. గ్రామం పారిశుధ్యానికి 100 వారాలపాటు ప్రతి ఆది వారం స్వచ్ఛభారత్‌ను నిర్వహించి 10 గ్రామాల యువతకు స్ఫూర్తిగా నిలిచారు. హరితహారం కింద రోడ్ల పక్కన నాటిన మొక్కలు చెట్లుగా మారడంతో గ్రామం నందనవనంలా కనిపి స్తోంది. ప్రతి ఇంటి పెరటి తోటల్లో పండ్ల చెట్లు ఫలాలను కాస్తున్నాయి. యువజనులు అక్షరా స్యత కేంద్రాల్లో చదవడం, రాయడం నేర్చుకుని సంపూర్ణ అక్షరాస్యతను సాధించారు. డ్వాక్రా మహిళలు మద్యం విక్రయాలపై వ్యతిరేకంగా ర్యాలీలు నిర్వహించి గ్రామంలో బంద్ చేయిం చారు. చెత్తను సేకరిస్తున్న కార్మికులకు ఇంటికి రూ.10 చొప్పున మహిళలే సేకరించి జీతాలను చెల్లిస్తున్నారు. ఇపుడు గ్రామంలోని కూడలి వద్ద యువకుల కృషితో రాక్ గార్డెన్ చూడ చక్కగా ఏర్పాటయింది. ఆదర్శంగా ఎదుగు తున్న ఈ గ్రామాన్ని చూసేందుకు రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి, దేశంలోని పలు రాష్ట్రాల నుంచి అధికారులు, ప్రజా ప్రతినిధులు సంద ర్శించి వెళ్లుండడంతో సందర్శకుల తాకిడి పెరిగి మల్కాపూర్ ఒక అధ్యయన కేంద్రంగా మారింది. పచ్చదనం, పారిశుధ్యం ఈ గ్రామం ప్రత్యేకతను చాటుకుంటోంది. ఇక్కడి యువ కుల స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో తూప్రాన్, మనో హరబాద్ మండలాలతో పాటు పొరుగు మండ లాల్లోని పలు గ్రామాలో యువకులు పనులు చేపడుతున్నారు. గ్రామానికి కొత్త పంచాయతీ భవనం, మహిళా, పంక్షన్‌హాల్, యూత్ భవనం తదితర పనులు మంజూరయ్యాయి. అన్ని ట్లోనూ ఆదర్శంగా... స్ఫూర్తిదాయకంగా నిలు స్తున్న మల్కాపూర్ ఈ యేడాదిలోనే కొత్త అందాలను సింగారించుకుంది.



మల్కాపూర్ గ్రామంలో ఏర్పాటైన రాక్ గార్డెన్

కొత్త కోలాహలం

- 2017కు బైబై... 2018కి వెల్‌కం
- అంబరాన్నంటిన న్యూఇయర్ వేడుకలు
- కిటకిటలాడిన బేకరీలు, మద్యం, మాంసం దుకాణాలు
- అర్ధరాత్రి వరకు యువత విందులు, చిందులు
- శుభకాంక్షలు తెలుపుకున్న జిల్లా ప్రజలు

మెదక్ అర్బన్, డిసెంబరు 31: జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. యువత విందు, వినోదాల్లో మునిగితేలింది. కేక్‌లను కట్‌చేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జిల్లా కేంద్రంలో ప్రధాన కూడళ్లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాళ్లలో కేకులపై భారీ డిస్కౌంట్లు ప్రకటించారు. హోటళ్లు, రెస్టారెంట్లు కొనుగోలుదారులతో సందడిగా మారాయి. బేకరీ షాపుల్లో కేకులు, కూల్‌డ్రింక్స్‌లకు గిరాకీ పెరిగింది. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ సంబరాలు చేసుకున్నారు.


రంగులను కొనుగోలు చేస్తున్న మహిళలు



డ్రంకెన్ డ్రైవ్ పరీక్ష చేస్తున్న పోలీసు

సంబరాల్లో మునిగితేలిన యువత

కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ జిల్లా యువత సంబరాల్లో మునిగితేలింది. సాయంత్రం నుంచే సంబరాలు మొదలయ్యాయి. యువతీ, యువకులు తమ స్నేహితుల ఇళ్లలో సంబరాలు జరుపుకున్నారు. అర్ధరాత్రి వరకు డీజే సౌండ్ మధ్య ఆడుతూ.. పాడుతూ ఎంజాయ్ చేశారు. 12గంటలు కాగానే ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకోవడంతో పాటు కేకులు కట్ చేసి తమ సంతోషాన్ని పంచుకున్నారు. యువకులు పట్టణాల్లో ద్విచక్రవాహనాలపై తిరుగుతూ హంగామా చేశారు.

భారీగా మద్యం, మాంసం విక్రయం

పట్టణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాళ్లలో కేకులపై భారీ డిస్కౌంట్లను ప్రకటించాయి. దీంతో వాటిని కొనుగోలు చేసేందుకు ప్రజలు పోటీపడ్డారు. అలాగే ప్రత్యేకంగా తయారుచేసిన చికెన్‌లెగ్స్, చికెన్ 65, చికెన్ స్నాక్స్‌పై ఆఫర్లు ఇచ్చారు. పట్టణంలో సుమారు రెండున్నర టన్నుల చికెన్ ఒక్క రోజులోనే అమ్ముడయినట్టు వ్యాపారులు చెబుతున్నారు. దాదాపు 3వేల కేకులు విక్రయించినట్టు బేకరీ యజమానులు పేర్కొన్నారరు. కొత్త సంవత్సర వేడుకల్లో ఎలాంటి అపశ్రుతులు జరగకుండా పోలీసులు గస్తీని ముమ్మరంగా నిర్వహించారు.

చాటింగ్‌లో బిజీ.. బిజీ...

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా స్నేహితులకు శుభాకాంక్షలు తెలపడానికి అధిక శాతం యువత చాటింగ్‌లో బిజీబిజీ గడిపారు. ఇంటర్‌నెట్‌లో తమకు నచ్చిన గ్రీటింగ్‌లను ఎంపిక చేసుకుంటూ గ్రూపుల్లో పంపడం కనిపించింది. ప్రస్తుత ఇంటర్‌నెట్ చాటింగ్‌లో గ్రీటింగ్స్ పంపే అలవాటు పెరగడంతో దుకాణాల్లో గ్రీటింగ్ కార్డులకు గిరాకీ లేకుండా పోయింది.

నిఘా నీడలో న్యూ ఇయర్ వేడుకలు

నూతన సంవత్సర వేడుకల్లో యువత అత్యుత్సాహం ప్రదర్శించకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఎలాంటి అపశ్రుతులు జరగకుండా గస్తీ నిర్వహించారు. అర్ధరాత్రి అతిగా మద్యం సేవించి, రహదారులపై కేరింతలు, అలర్లు చేయడం, వీధి లైట్లు ధ్వంసం చేయడం, బైకుల సైరన్‌లు తీసి వేసి భారీ శబ్దాలతో వేగంగా వాహనాలు నడపం, ట్రిపుల్ రైడింగ్ చేయడాన్నిఇ అరికట్టారు. ఎక్కడా ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టారు. డ్రంకెన్ డ్రైవ్‌లో భాగంగా పలువురిని తనిఖీ చేశారు.

దేశమంతా చూసేలా

- 2వేల డబుల్ ఇళ్ల నిర్మాణ ఖ్యాతి సిద్దిపేటకే
- ఏప్రిల్‌లో పేదలకు అందజేస్తాం
- క్లాక్‌టవర్ ఆవిష్కరణలో మంత్రి హరీశ్‌రావు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట, డిసెంబరు 31: దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులైన పేదలకు 2వేల డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మిస్తున్న ఘనత సిద్దిపేటకే దక్కుతుందని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రానున్న మార్చి, ఏప్రిల్ నెలల్లో వీటిని అందజేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని వివరించారు.పట్టణంలోని కోర్టు చౌరస్తాలో నిర్మించిన క్లాక్‌టవర్‌ను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడారు. క్లాక్‌టవర్ రూపంలో సిద్దిపేటలో మరో కళాత్మకమైన నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. కోమటిచెరువును చూసేందుకు వచ్చిన పర్యాటకులకు ఇకపై క్లాక్‌టవర్ కూడా కనువిందు చేయనున్నదని తెలిపారు. కాగా దీనిని ఎక్కడ ఏర్పాటు చేయాలనే విషయంపై రెండు నెలలపాటు చర్చించాకే మెజార్టీ ప్రజల అభిప్రాయం మేరకు ఇక్కడ నిర్మించినట్లు పేర్కొన్నారు. పదేళ్లలో రూ.పదికోట్లు కూడా రాలేదని, ఈ మూడళ్లలోనే రూ.వందల కోట్లను సిద్దిపేటకు తెచ్చుకుని అభివృద్ధి చేశామని వివరించారు. ఈగలు, దోమలు లేకుండా ఉండేందుకు రూ.279 కోట్లతో భూగర్భ డ్రైనేజీని నిర్మిస్తున్నట్లు తెలిపారు. కోమటిచెరువు వద్ద బొటానికల్ గార్డెన్, శిల్పారామం, నైట్‌బజార్, ఈకో పార్కు, అడ్వంచర్ పార్కు, బోటింగ్, ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం, మల్టీప్లెక్స్ థియేటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆహ్లాదం కోసం ఉదయం పూట వెళ్లిన వారు రాత్రిదాకా ఉండేలా అన్ని రకాల వసతులను కల్పిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఈ నెల 9న సిద్దిపేటలో అధునాతనంగా నిర్మించిన రైతుబజార్‌ను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. కూరగాయలు తాజాగా ఉండడానికి మూడు ఫీట్ల ఎత్తులో షెల్టర్లు, కోల్డ్ స్టోరేజీలు నిర్మించామని తెలిపారు. ముక్కుపుటాలు అదిరేలా కంపు వాసనతో ఉన్న శ్మశానవాటికలను వైకుంఠధామాలుగా మార్చామని చెప్పారు. చాలామంది వ్యాయామాల కోసం ఈ వైకుంఠధామాలకే వెళ్తున్నారని హరీశ్‌రావు గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫారూక్ హుసేన్, చైర్మన్ రాజనర్సు, కమిషనర్ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, బర్ల మల్లిఖార్జున్, చిప్ప ప్రభాకర్, గ్యాదరి రవీందర్ తదితరులు ఉన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న హరీశ్

నవ సంకల్పానికి నాంది పలుకుదాం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, మెదక్)

సంతోషాలు, బాధలు, నష్టాలు, కష్టాలు, విషాదాలను మిగిల్చిన 2017కు వీడ్కోలు పలికి.. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నారు. కొత్త సంకల్పం.. కొంగొత్త ఆశలు, ఆశయాలను అపురూపంగా మార్చుకునేందుకు సరికొత్త ప్రణాళికలతో దూసుకెళ్లేందుకు అందరూ సంసిద్ధమయ్యారు. అందులో భాగంగా జిల్లాలోని ప్రముఖులు కొత్త సంవత్సరంలో తమ సంకల్పాలను వెల్లడించారు. వారి మాటల్లో...

- 2018లో చేపట్టే కార్యక్రమాలపై ప్రముఖుల అభిప్రాయాలు

మెదక్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యం



2018లో మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిద్దడమే లక్ష్యం. ఇప్పటికే జిల్లా కేంద్రంగా ఆవిర్భవించిన మెదక్ పట్టణాన్ని సర్వాంగసుందరంగా మార్చేందుకు కృషి చేస్తున్నా. రింగ్ రోడ్డు కోసం సర్వే పూర్తయింది. త్వరలోనే నిధులు సాధించి పనులు మొదలు పెడతాం. బాలానగర్–మెదక్–బోధన్ జాతీయ రహదారి పనులకు ఈ యేడాదిలో శ్రీకారం చుట్టడం సంతోషకరం. శాశ్వత సమీకృత కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాల నిర్మాణ పనులు ప్రారంభం కాబోతున్నాయి. ఎంఎన్, ఎఫ్ఎన్ కెనాల్ లైనింగ్ పనులు మరికొద్ది రోజుల్లో పూర్తి కానున్నాయి. ఘణపురం ఆనకట్ట ఎత్తు పెంపునకు గత బడ్జెట్‌లోనే ప్రభుత్వం నిధులిచ్చింది. ప్రస్తుతం భూసేకరణ ప్రక్రియ సాగుతున్నది. పనులు కూడా త్వరితగతిన చేపట్టి పూర్తయ్యేలా చూస్తాను. చేగుంట – మెదక్ రహదారి విస్తరణ పూర్తి కావస్తున్నందున ప్రయాణికులకు ఇబ్బందులు తప్పినట్లే. మెదక్ మున్సిపాలిటీకి రూ.10కోట్లు మంజూరయ్యాయి. అదేవిధంగా మరో రూ.10కోట్లతో వైకుంఠధామం, టౌన్‌హాల్ నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాం. మెదక్–అక్కన్నపేట రైల్వే లైన్ పనులు ఈ ఏడాదిలో పూర్తయ్యేలా చేస్తాను. మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు ఇవ్వబోతున్నాం. ఇవే కాకుండా మరిన్నికొత్త పథకాలు కూడా వచ్చేలా ప్రయత్నిస్తా.

– పద్మాదేవేందర్‌రెడ్డి, డిప్యూటీ స్పీకర్

అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి



నూతన సంవత్సరంలో అందరి సహాయ సహకారాలతో జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉంచేందుకు ప్రయత్నిస్తా. అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ప్రజలందరూ సుఖసంతోషాలతో గడపాలి. జిల్లా ఇప్పటికే విద్య, వైద్య రంగాల్లో గణనీయమైన ప్రగతి సాధించింది. గతేడాది జాతీయ స్థాయిలో జిల్లాకు అవార్డులు రావడం సంతోషం కలిగించింది. అదే స్ఫూర్తితో 2018లోనూ ముందుకుసాగుతాం.

– భారతి హోళికేరి, జిల్లా కలెక్టర్ .

మరింత అభివృద్ధికి కృషి



ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా నా వంతు కృషి చేస్తా. ఇప్పటికే కొనసాగుతున్న వాటితో పాటు కొత్త పనులనూ చేపడతాం. సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారు. ఆయన లక్ష్యమైన బంగారు తెలంగాణ కల సాకారానికి అహర్నిశలు పాటుపడతాం. మంత్రి హరీశ్‌రావు, డిప్యూటీ స్పీకర్ పద్మారెడ్డి, ఎమ్మెల్యేలు, జడ్పీటీసీలు, ఎంపీపీల సహకారంతో జిల్లాను అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తా.

– రాజమణి, చైర్‌పర్సన్, జిల్లా పరిషత్

సీఎం కేసీఆర్‌ను తీసుకొస్తా



సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు సహకారంతో అభివృద్ధికి ఇప్పటికే వందల కోట్ల రూపాయలను మంజూరు చేయించాను. ముఖ్యంగా గ్రామాలు, గిరిజన తండాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించా. ఈ ఏడాదిలో తప్పకుండా ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌ను నియోజవర్గానికి తీసుకువచ్చి మరిన్ని నిధులు సాధిస్తాం. నర్సాపూర్‌కు డీఎస్పీ కార్యాలయం త్వరలో రాబోతోంది. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు నావంతు కృషి చేస్తాను.

– మదన్‌రెడ్డి, ఎమ్మెల్యే, నర్సాపూర్

మెదక్
• మెదక్ • పాపన్నపేట • రామాయంపేట
• చిన్నశంకరంపేట • హవేళీఘనపూర్

పోలీసు క్వార్టర్స్‌ను నిర్మించేదెప్పుడు?

- దశాబ్ద కాలంగా కొలిక్కిరాని వైనం
- ఇదిగో అదిగో అంటూ కాలయాపన
- స్థల ఎంపికలో జాప్యమే కారణమా?
- పెరిగిన అద్దెలతో 'పేట' పోలీసులు సతమతం

రామాయంపేట, డిసెంబరు 31: పట్టణంలో పోలీసు క్వార్టర్స్ నిర్మాణంలో తీవ్ర జాప్యం ఏర్పడుతోంది. స్థల ఎంపిక విషయంలో సందిగ్ధత వీడకపోవడంతో ఎదురుచూపులకే పరిమితమైంది. దశాబ్దం కిందటే ఇక్కడ క్వార్టర్స్ నిర్మించాలనుకున్న అధికారులకు నాటి నుంచి నేటి వరకు అనువైన స్థలం వెతకడానికే సరిపోతోంది. అప్పటి నుంచి నలుగురు ఎస్పీలు మారినా ఇంకా క్వార్టర్స్ నిర్మాణానికి నోచలేదు. వాటిని ఎక్కడ నిర్మించాలన్నదానిపై గతంలో మెదక్ ఎమ్మెల్యే, డిప్యూటీస్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, పోలీసు ఉన్నతాధికారులు పలు ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. నిజామాబాద్-హైదరాబాద్ బైపాస్‌లోని అసైన్డ్ భూముల్లో నిర్మించ తలపెట్టినా పోలీస్‌స్టేషన్‌కు ఆ స్థలాలు దూరంగా ఉండడంతో అనువుగా ఉండవంటూ పెండింగ్‌లో ఉంచారు. చివరగా ఓ కొలిక్కి రాక పోగా ప్రస్తుత పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో అపార్ట్‌మెంట్ స్థాయిలో క్వార్టర్స్ నిర్మించాలన్న నిర్ణయానికొచ్చారు.

ఈ యోచన జరిగి దాదాపు ఏడాదైనా ప్రతిపాదనలకే పరిమితమైంది. దీంతో ఇక్కడ పనిచేస్తున్న సుమారు 30 మంది పోలీస్ కానిస్టేబుళ్లకు పెరిగిన అద్దెలు భారంగా మారుతున్నాయి. క్వార్టర్స్ నిర్మాణాలు చేపడతామని ఎప్పటినుంచో చెబుతున్న ఆ శాఖ ఉన్నతాధికారులు, పాలకులు జాప్యం చేస్తుండడంతో పోలీసు కుటుంబాల్లో నిరాశ నిస్పృహలు చోటుచేసుకున్నాయి. అంతేగాక ఇప్పట్లో క్వార్టర్ల నిర్మాణం జరిగేలా కన్పించడంలేదు. ఇకనైనా జిల్లా పోలీసు యంత్రాంగం అనువైన స్థలాన్ని ఎంపిక చేస్తే, పోలీస్ హౌసింగ్ బోర్డు ద్వారా నిధులు విడుదలై, నిర్మాణ పనులు వేగవంతమయ్యే అవకాశాలున్నాయి.


అపార్టుమెంట్ స్థాయి క్వార్టర్స్‌ను నిర్మించాలనుకున్నది ఈ పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలోనే

నిధులున్నా అభివృద్ధి శూన్యం

సంగారెడ్డి రూరల్, డిసెంబరు 31 : నిధులున్నా పట్టణాన్ని అభివృద్ధి చేయకుండా పాలకులు నిర్లక్ష్యంగా వహిస్తున్నారని టీమాస్ ఫోరం పట్టణ చైర్మన్ మల్లయ్య విమర్శించారు. సంగారెడ్డిలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో మౌలిక వసతులు కల్పించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. మంగళవారం నుంచి టీమాస్ అధ్వర్యంలో 30 రోజుల పాటు పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకునేందుకు యాత్ర కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు మల్లేశ్వరి, పట్టణ కన్వీనర్ మహబూబ్‌ఖాన్, నాయకులు హన్మంతు, శ్రీనివాస్, వీరయ్య ఉన్నారు.

స్కీం వర్కర్లను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలి

- సీఐటీయూ నేత సాయిలు డిమాండ్

సంగారెడ్డి రూరల్, డిసెంబరు 31: దేశవ్యాప్తంగా ప్రభుత్వ పథకాల్లో స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జీ. సాయిలు డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని కేకే భవన్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్కీం వర్కర్లు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులు, ఏఎన్ఎం, వీవోలు, సర్వశిక్షా అభియాన్, వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనాలు రూ.18వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 5న సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో నిర్వహిస్తున్న జిల్లా సదస్సును జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో వివిధ రంగాల స్కీం వర్కర్లు సాగర్, విజయ, లక్ష్మి, యమున, సంగయ్య, రవి, యాదయ్య, ప్రభాకర్, నరేందర్, బాలయ్య, ప్రకాష్ పాల్గొన్నారు.

బుడగజంగం నూతన కమిటీ ఎన్నిక

సదాశివపేట రూరల్, డిసెంబరు 31: పట్టణంలోని రవీంద్రనగర్ కాలనీలో ఆదివారం బేడ బుడగజంగం మండల నూతన కమిటీని జిల్లా అధ్యక్షుడు కళ్లెం రవీందర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హాజరై మాట్లాడారు. బుడగజంగాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అధ్యక్షుడిగా చిత్తరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కడమంచి రాములు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చింతల రాజలింగం, ఉపాధ్యక్షుడు చంద్రయ్య, సహాయ కార్యదర్శి నగేష్, జిల్లా సలహాదారులు రాములు, అంజయ్య, ప్రధాన కార్యదర్శి లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరుమలరావు సిఫార్సులను రద్దుచేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బస్వరాజ్ డిమాండ్

మెదక్ అర్బన్, డిసెంబరు 31: ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు అనుకూలంగా ఉన్న తిరుమలరావు కమిటీ సిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బస్వరాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక అంబేద్కర్‌రావు సర్కిల్ వద్ద ఆ కమిటీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరానికోసారి పది శాతం ఫీజులు పెంచమని ఇచ్చిన సలహా మేరకు ప్రైవేటు పాఠశాలల యాజామాన్యులకు ప్రభుత్వం వత్తాసు పలుకుతుందన్నారు. కమిటీ సిఫార్సులు విద్యను వ్యాపారంగా మార్చేలా ఉన్నాయన్నారు. అధిక ఫీజులు వసూలు చేసే యాజమాన్యాలకు ఈ కమిటీ ఆయుధంగా మారిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మూసివేసేందుకు సర్కార్ కుట్రలు పన్నుతుందని బస్వరాజ్ ఆరోపించారు. తిరుమలరావు కమిటీ సిఫార్సులను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నీలం బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం, నాయకులు యశోద, దుర్గ, కవిత తదితరులు పాల్గొన్నారు.


కమిటీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

రాష్ట్రస్థాయి పోటీలకు శిశుమందిర్ విద్యార్థుల ఎంపిక


రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పాఠశాల సిబ్బంది

పెద్దశంకరంపేట, డిసెంబరు 31: శ్రీసరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో హైదరాబాద్ బీహెచ్ఈఎల్‌లోని విద్యాభారతి ఉన్నత పాఠశాలలో జరిగిన వివిధ ఖేల్ కూద్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన పెద్దశంకరంపేట సరస్వతీ శిశుమందిర్ విద్యార్థులు 12 మంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రధానాచార్యులు వీరప్ప ఆదివారం తెలిపారు. వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ మూడు జిల్లాల విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో పెద్దశంకరంపేట శిశుమందిర్ విద్యార్థులు ఆయా పోటీల్లో మొత్తం 42 బహుమతులు గెలుచుకున్నారన్నారు. పాఠశాల అధ్యక్ష, కార్యదర్శులు దాదిగారి గంగాధర్, దండు నారాయణ, ప్రబంధకారిణి, పున్నయ్య, క్రాంతిలాల్, శ్రావణ్, రవివర్మ, సాయిలు, ఆచార్యులు జైహింద్‌రెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు విద్యార్థులను అభినందించారు.

'పేట'లో న్యూ ఇయర్ కేక్‌లకు భలే గిరాకీ

పెద్దశంకరంపేట, డిసెంబరు 31: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని పెద్దశంకరంపేటలోని పలు బేకరీల్లో కేక్‌లకు భలే గిరాకీ పెరిగింది. ఆదివారం పెద్దశంకరంపేట ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న బేకరీల్లో రకరకాల కేక్‌లను అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. దాదాపు రూ.120 నుంచి రూ.500 వరకు న్యూ ఇయర్ కేక్‌ల ధరలు ఉండగా, న్యూఇయర్ వేడుకల కోసం కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపారు. రాత్రి 8 గంటల నుంచే నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేందుకు యువత, ప్రజలు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు.



అమ్మకానికి సిద్ధంగా ఉంచిన కేక్‌లు, ఓ బేకరీలో కేక్‌ను కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

జైగౌడ్ సంఘం జిల్లా అధికార ప్రతినిధిగా చంద్రయ్య

పుల్‌కల్, డిసెంబరు 31 : జైగౌడ్ సంఘం జిల్లా అధికార ప్రతినిధిగా మండలంలోని ముద్దాయిపేట గ్రామానికి చెందిన కలాలి చంద్రయ్యగౌడ్ నియామకమయ్యారు. ఆదివారం ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెంది శ్రీనివాస్‌గౌడ్ నియామకపు పత్రాన్ని అందజేశారు. గౌడల అభ్యున్నతికి పాటుపడతానని చంద్రయ్యగౌడ్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ధన్‌రాజ్‌గౌడ్, నాయకులు జి.శంకర్‌గౌడ్, క్రిష్ణాగౌడ్, ఎం.శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


నియామక పత్రాన్నిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

'డీసీసీబీ చైర్మన్‌ను అరెస్టు చేయాలి'

సంగారెడ్డి రూరల్, డిసెంబర్ 31: దళిత కుటుంబంపై దాడి చేసిన డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిని అరెస్టు చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కులవివక్ష పోరాట సమితి(కేవీపీఎస్) జిల్లాప్రధాన కార్యదర్శి మాణిక్యం డిమాండ్ చేశారు. సంగారెడ్డిలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ చైర్మన్, ఆయన అనుచరులు వెలికట్ట గ్రామంలో దళిత కుటుంబంపై అకారణంగా దాడి చేయడం సిగ్గు చేటన్నారు.

ఈ రోడ్డుపై ప్రయాణం నరకప్రాయం

- కంకర తేలిన రోడ్డు
- దుమ్ముధూళితో అవస్థలు పడుతున్న వాహనదారులు, విద్యార్థులు

హవేళీఘణపూర్, డిసెంబరు 31: మండల పరిధిలోని మద్దుల్‌వాయి గ్రామం నుంచి ముత్తాయికోట గ్రామానికి మట్టి, కంకరతో రోడ్డును నామమాత్రంగా నిర్మించారు. ప్రస్తుతం ఈ రోడ్డు అధ్వానంగా మారి కంకర తేలింది. దీంతో ఈ రోడ్డుపై ప్రజలు ప్రయాణించాలంటే నరకప్రాయంగా మారింది. మద్దుల్‌వాయి గ్రామంలో ప్రాథమిక పాఠశాల లేకపోవడంతో విద్యార్థులు ప్రతిరోజూ ఈ రోడ్డుపైనే నడుచుకుంటూ ముత్తాయికోటలోని పాఠశాలకు వెళ్తుంటారు. రోడ్డుపై రాళ్లు తేలడంతోపాటు వాహనాల రాకపోకలతో పాఠశాలకెళ్లే విద్యార్థుల కళ్లలో దుమ్మూధూళి పడి తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. ప్రతి రోజూ ఇక్కడి నుంచే రాకపోకలు సాగించాలంటే భయపడుతున్నారు. వాహనాల రాకపోకలకూ ఈ రోడ్డు ఇబ్బందికరంగా మారింది. ఈ విషయం సంబంధిత అధికారులకు, నాయకులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఇక్కడి స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా చొరవ చూపి మద్దుల్‌వాయి నుంచి ముత్తాయికోట రోడ్డును బాగు చేయాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.



కంకర తేలిన మద్దుల్‌వాయి-ముత్తాయికోట మట్టి రోడ్డు

యువజన సంఘాల మండల అధ్యక్షుడిగా నందకుమార్



నందకుమార్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

రేగోడు, డిసెంబరు 31: యువజన సంఘాల మండలాధ్యక్షుడిగా సిందోల్ నందకుమార్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా యువజన సంఘాల వర్కింగ్ ప్రెసిడెంట్ డాకూరి వెంకటేశం మాట్లాడుతూ యువజన సంఘాలు సామాజిక సేవ చేయాలన్నారు. మండలాధ్యక్షుడిగా సిందోల్ నందకుమార్‌ను ఎన్నికుని నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన సంఘం సమన్వయకర్త గాల్‌రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు సంగమేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

మూలనపడ్డ స్వచ్ఛభారత్ రిక్షాలు



వాడిలో మూలన పడేసిన రిక్షాలు

హవేళీఘణపూర్, డిసెంబరు 31: పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని భావించిన ప్రభుత్వం పంచాయతీలకు చెత్త తరలింపు రిక్షాలను పంపిణీ చేసింది. ఆయా గ్రామాల అధికారులు ఈ రిక్షాలను నడిపే కార్మికులను నియమించకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. మండల పరిధిలోని వాడి పంచాయతీకి అందజేసిన రిక్షాలు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద వృథాగా పడివున్నాయి. ఈ రిక్షాలను వాడకపోవడంతో గ్రామంలో చెత్తాచెదారం పేరుకుపోయి పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి కార్మికులను నియమించి, ఈ రిక్షాలను వినియోగంలోకి తేవాలని కోరుతున్నారు.

పోచారంలో పర్యాటకుల సందడి

హవేళీఘణపూర్, డిసెంబరు 31: ఆదివారం సెలవు దినం కావడంతో మండలంలో పర్యాటక కేంద్రంగా దినదినాభివృద్ధి చెందుతున్న పోచారం ప్రాజెక్టు, పార్కు వద్ద పర్యాటకులు సందడి చేశారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు పోచారంలోని ప్రకృతి అందాలను వీక్షిస్తూ ఆనందంగా గడుపుతున్నారు. పార్కులోని పచ్చని చెట్ల మధ్య చిన్నారులు ఆడుకుంటూ కేరింతలు కొడుతున్నారు. ఇక్కడి వన్యప్రాణులతో ఫొటోలు దిగుతూ సందడిగా గడిపారు. కుటుంబ సభ్యులతో తరలివచ్చిన వారు వనభోజనాలు చేశారు. ప్రాజెక్టు వద్ద ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.



పోచారం ప్రాజెక్టు వద్ద సేదదీరుతున్న పర్యాటకులు

'గిరిజన తండాలకు ప్రత్యేక నిధులివ్వాలి'



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్

రేగోడు, డిసెంబరు 31: గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటుచేసి, ప్రత్యేక నిధులు ఇవ్వాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఆదివారం నిర్వహించినన సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనులు, వెనుకబడివారు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఉపసభాపతి జన్మదిన వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

- హాజరైన ఎమ్మెల్యే, గ్రంథాలయ సంస్థ చైర్మన్

మెదక్, డిసెంబరు 31: ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ జనవరి 6న డిప్యూటీస్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు టీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు సంసిద్ధులవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నేతలు పబ్బ రమేష్, కిషన్‌రెడ్డి, మెదక్ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

బ్రాహ్మణులు సంఘటిత శక్తిగా ఎదగాలి

- జిల్లా కార్యవర్గ సమావేశంలో తీర్మానం

రామాయంపేట, డిసెంబరు 31: బ్రాహ్మణులు సంఘటిత శక్తిగా ఎదిగితేనే సమస్యలు దూరమౌతాయని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మధుశ్రీశర్మ అభిప్రాయపడ్డారు. ఎన్నో బ్రాహ్మణ కుటుంబాలు నేడు ఆర్థికంగా చితికిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని బ్రాహ్మణులంతా ఐక్యమత్యంతో ఉంటూ సమస్యలను అధిగమించాలని ఆదివారం నిర్వహించిన జిల్లా బ్రాహ్మణ సంఘ కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు. స్థానిక వైశ్య భవన్‌లో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకరశర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి డీజీ శ్రీనివాసశర్మ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రస్తుత టీఆర్‌ఎస్ ప్రభుత్వం బ్రాహ్మణులకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం ఆనందంగా ఉందన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలూ పట్టించుకోకపోవడంతో బ్రాహ్మణుల్లో నైరశ్యం ఏర్పడిందని, ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ తమలో ఎంతో ధైర్యాన్ని నింపారన్నారు. ఇకనైనా బ్రాహ్మణులందరూ ఏకతాటిపైకి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాసశర్మ, సోమయాజుల రవీంద్రశర్మ, సిద్దాంతి రమేష్‌బాబు, ప్రవీణ్, శ్రీకాంత్‌శర్మ, కూర్మాచలం రాఘు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న సంఘ నాయకుడు

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

మెదక్ అర్బన్, డిసెంబరు, 31: పట్టణంలో వీరమల్లి రచన ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని టీఎస్ గురుకుల పాఠశాల విద్యార్థినులకు శనివారం రమేశ్ దంపతులు దుస్తులతో పాటు వారికి అవసరమైన వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు దుస్తులను అందజేసిన రమేశ్ దంపతులు

రామాయంపేటలో 'పోలీసు' తనిఖీలు ముమ్మరం

రామాయంపేట, డిసెంబరు 31: జిల్లా ఎస్పీ ఆదేశానుసారం రామాయంపేటలో పోలీసు తనిఖీలు ముమ్మరమయ్యాయి. ఆదివారం రాత్రి న్యూఇయర్ వేడుకల్లో తాగి వాహనాల నడిపేవారిపై చర్యలకు ఉపక్రమించారు. ఎస్‌ఐ నాగార్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో పాత జాతీయ రహదారిపై పోలీసులు వాహనాదారులను ఆపి తనిఖీలు చేపట్టారు. ప్రధానంగా ఆదివారం రాత్రి నుంచి మద్యం తాగి వాహనాలు నడపకుండా చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టేందుకు పోలీస్ శాఖ సిద్ధమైంది. పోలీసులు బృందాలుగా ఏర్పడి పలు ప్రధాన కూడళ్లలో తనిఖీలను ముమ్మరం చేశారు.



జరిమానా విధిస్తున్న ఎస్‌ఐ నాగార్జునగౌడ్

నర్సాపూర్

◆ నర్సాపూర్ ◆ శివంపేట ◆ కౌడిపల్లి
◆ కొల్చారం ◆ చిలప్‌చెడ్

హలో ఆంధ్రజ్యోతి
ప్రకటనలు ఇచ్చేందుకు సంప్రదించండి
9703618706
చందాదారుడిగా చేరేందుకు,
పత్రిక పంపిణీలో ఇబ్బందులపై
8121626268

మీ ప్రాంత సమస్యలను,
మీరు చూసిన విశేషాలను
మా విలేకరులకు
చెప్పేందుకు కాల్ చేయండి.
లేదా సమాచారాన్ని ఈ
నంబర్లకు వాట్సప్ చేయండి

నర్సాపూర్	9542434488
నర్సాపూర్ రూరల్	9703097200
శివంపేట	9542884381
చిలప్‌చేడ్	9704742553
కొల్చారం	9640955789
కౌడిపల్లి	8309540950

ఎట్టకేలకు సంగారెడ్డి–తూప్రాన్ రోడ్డుకు మోక్షం

నర్సాపూర్,డిసెంబరు 31: నిధులు మంజూరై సంవత్సరాలవుతున్నా వివిధ కారణాలతో పనులు మొదలు పెట్టలేదు. దీంతో పట్టణ పరిధిలో సంగారెడ్డి–తూప్రాన్ ప్రధాన రోడ్డుపై అనేక గుంతలు పడి వాహనదారులు పడరాని పాట్లు పడుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో అయితే ఈ రోడ్డుపై వాహనదారులు పడ్డ ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. ఇదిలా ఉండగా ఈ రోడ్డు పట్టణ పరిధిలో లయన్స్ క్లబ్ నుంచి సాజన్ దాబా వరకు రీ బీటీ పనులతో పాటు రోడ్డు ప్రక్కన మురికి కాల్వ నిర్మాణం కోసం రెండు సంవత్సరాల క్రితం రెండు కోట్లు మంజూరయ్యాయి. అయితే వివిధ కారణాలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యం మూలంగా పనులు చేపట్టలేదు.

దీంతో ఈ ప్రధాన రోడ్డు ప్రక్కన ఉన్న ఇళ్ల నుంచి మురికి నీరంతా ఈ రోడ్డుపై వస్తుండటంతో పాటు గుంతలమయంగా మారిన రోడ్డు వల్ల వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. అయితే ఎట్టకేలకు పనులు ఇప్పుడు ప్రారంభించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా పనులు త్వరగా పూర్తి చేసి వాహనదారుల ఇక్కట్లు తొలగించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.



నర్సాపూర్ పట్టణ పరిధిలో మొదలైన రోడ్డు పనులు

1బీ పత్రాలను అందజేసిన ఎంపీపీ ఉపాధ్యక్షుడు



రైతులకు 1బీ పత్రాలను అందజేస్తున్న శ్రీనివాస్‌గుప్తా

నర్సాపూర్, డిసెంబరు 31: భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా రెండో విడత గ్రామసభలో 1బీ ఫారాలను ఆదివారం మండలంలోని లింగాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్తా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం వల్ల రైతులు ఇప్పటి వరకు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమయ్యే అవకాశమున్నందున సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, లక్ష్మినారాయణ, వీఆర్‌వో శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నల్లపోచమ్మ ఆలయంలో పూజలు

కౌడిపల్లి, డిసెంబరు 31: కౌడిపల్లి మండల పరిధిలోని తునికి నల్లపోచమ్మ ఆలయంలో ఆదివారం వందలాది మంది భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం 2017 సంవత్సరం ముగిస్తున్న సందర్భంగా వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. మహిళలు బోనాలతో భక్తిచప్పుళ్ల మధ్య ఆలయం చుట్టు ఊరేగించారు. ఆలయ పూజారి శివప్ప ఆధ్వర్యంలో భక్తులకు కుంకుమార్చన నిర్వహించి ఆశీర్వచనం అందించారు.

మల్లికార్జునస్వామి ఆలయ ఉత్సవాలు ప్రారంభం

నర్సాపూర్‌రూరల్, డిసెంబరు 31: నర్సాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో మల్లికార్జునస్వామి ఆలయ ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి జాతర ఉత్సవాలను ఆలయ చైర్మన్ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.మల్లేశ్‌గౌడ్ ప్రారంభించారు. అలాగే భారీ ఎత్తున గ్రామస్థులు గంగకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల31నుంచి జనవరి 3 వరకు శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, అందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కళాకారులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

శివ్వంపేట, డిసెంబరు 31: మండల కేంద్రమైన శివ్వంపేట కోదండ రామాలయం వద్ద శివ్వంపేటకు చెందిన సన్నిధానం అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో గురుస్వామి వామన్ శర్మ సమక్షంలో మహాపడిపూజ కన్నుల పండుగగా జరిగింది. గణపతి, సుబ్రమణ్య, అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించి, పంచామృతంతో అభిషేకం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప భక్తిగీతాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. అనంతరం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, ఎంపీపీ కల్లూరి హరికృష్ణలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

శబరికి తరలిన మాలధారులు

శివ్వంపేట కోదండరామాలయం సన్నిధానంలో ఉన్న అయ్యప్పస్వాములు 41రోజులు దీక్ష నిర్వహించి ఆదివారం పడిపూజ నిర్వహించిన అనంతరం సాయంత్రం శబరిమలకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు గడ్డమీది కృష్ణాగౌడ్, మల్లేశం, శ్రీనివాస్, సత్యానారాయణ, అరుణ్, ప్రభాకర్‌రెడ్డి, రమేశ్, హరిబాబు, సింహాచలం, రమేశ్, గణేష్, రాజు, రవీందర్‌రెడ్డి, మహేశ్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

‘ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి’



యూటీఎఫ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మారెడ్డి

నర్సాపూర్, డిసెంబరు 31: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీఎస్‌యూటీఎఫ్ నిరంతరం పోరాడుతుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నర్సాపూర్‌లో యూటీఎఫ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ యూటీఎఫ్ ముందుకు సాగుతుందన్నారు. నర్సాపూర్‌లో కార్యాలయం ఏర్పాటు చేసి ఉపాధ్యాయులకు సంఘం మరింత చేరువ కావడానికి అవకాశం కల్గిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరావు, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎల్లమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నర్సాపూర్, డిసెంబరు 31: నర్సాపూర్‌లోని ఎల్లమ్మమాతను ఆదివారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు అశోక్‌గౌడ్, నారాగౌడ్, లక్ష్మినారాయణ, శ్రీనివాస్‌గౌడ్, సుభాష్‌గౌడ్, విజయ్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, రామకృష్ణగౌడ్, రాధాకిషన్‌గౌడ్, భిక్షపతిగౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.

ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

కౌడిపల్లి, డిసెంబరు 31: కౌడిపల్లి మండల పరిధిలోని భుజరంపేట గ్రామంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆర్వో ప్లాంటును ప్రారంభించారు. ఆదివారం భుజరంపేట గ్రామ పంచాయతీ వద్ద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్షిత మంచినీటి సరఫరా ఆర్వో ప్లాంటును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షిత మంచినీటిని గ్రామంలోని అందరికి పంపిణీ అయ్యే విధంగా సంస్థ కృషి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఆర్వో ప్లాంటును ప్రారంభించడం అభినందనీయమన్నారు. గ్రామంలో అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. వీరి వెంట ఎంపీపీ చిలుముల పద్మానర్సింహారెడ్డి, జడ్పీటీసీ సార యాదమ్మరామాగౌడ్, సర్పంచ్ నాయికోటి కిష్టమ్మ, నాయకులు లింగం, రాజు, మక్బూల్ ఉన్నారు.

చాముండేశ్వరీ ఆలయంలో భక్తుల సందడి

చిలప్‌చెడ్, డిసెంబరు 31: మండల పరిధిలోని చిట్కూల్ గ్రామ శివారులో వెలసిన చాముండేశ్వరీ ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. ఆలయ సమీపంలో గల మంజీర నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి కుంకుమార్చనలు, ఒడిబియ్యం పోసి ముడుపులు చెల్లించుకున్నారు. వాహనదారులు వాహనపూజలు చేయించుకున్నారు. వివిధ ప్రాంతాలైన సంగారెడ్డి, నారాయణఖేడ్, మెదక్, జోగిపేట తదితర ప్రాంతాల నుంచి భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. ఆలయ పూజారి ప్రభాకరశర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సహ పూజారులు సుబ్రమణ్యశర్మ, మోతీలాల్‌శర్మ ఉన్నారు.

సికింద్లాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో పూజలు

శివ్వంపేట, డిసెంబరు 31: శివ్వంపేట మండలంలోని సికింద్లాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ జాతర ఉత్సవాలలో భాగంగా ఆదివారం భక్తులతో సందడి నెలకొంది. తెల్లవారు జామునుంచే పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కోనేరులో స్నానాలు ఆచరించి లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా కొండపై ఉన్న లక్ష్మీనర్సింహస్వామి ఆలయం వద్దకు కాలినడకన వెళ్లి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస్, పూజారి ధనుంజయశర్మ, అసిస్టెంట్ నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మిషన్ కాకతీయ పనులు



కొనసాగుతున్న చెరువు కట్ట పనులు

చిలప్‌చెడ్, డిసెంబరు 31: మండల పరిధిలోని సోమక్కపేట గ్రామంలో మిషన్ కాకతీయ పనులు జోరుగా కొనసాగుతున్నాయి. దీంట్లో భాగంగా సోమక్కపేట చెరువు కట్ట పనులు రూ.4లక్షల నిధులతో ఆదివారం చురుకుగా సాగాయి. కాంట్రాక్టర్ పర్యవేక్షణలో పనులు వేగంగా కొనసాగుతున్నాయి. చెరువు కట్ట పనులు పరిశీలించిన గ్రామస్థులు పటిష్టంగా చేపడుతున్నారని, దీని ద్వారా తమ పంట పొలాలకు నీరు అందుతుందన్నారు.

నూతన సంవత్సర వేడుకలు



తూప్రాన్ గీతాస్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు

తూప్రాన్, డిసెంబరు 31: తూప్రాన్ పట్టణంలోని గీతా హైస్కూల్‌లో 2018 నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. 2018కు స్వాగతం పలుకుతూ వేడుకలు జరుపుకున్నారు. స్కూల్ ప్రాంగణంలో అందమైన రంగవల్లులతో అత్యంత రమణీయంగా తీర్చిదిద్దారు. విద్యార్థులు 2018 ప్లకార్డులు పట్టుకొని చేసిన విన్యాసాలు ఎంతో ఆకట్టుకున్నాయి. నూతన సంవత్సరంపై చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకోగా, సాంప్రదాయ వస్త్ర ధారణలతో చిన్నారులు సందడి చేశారు. ఈసందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ పి. రామాంజనేయులు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో విద్యార్థులు సరికొత్త నిర్ణయాలు తీసుకొని వాటిని అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ పి. ఉష, డైరెక్టర్లు రాఘవేందర్‌గౌడ్, నారాయణగుప్త, ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి, ప్రేంరాజ్ పాల్గొన్నారు.

తూప్రాన్ రూరల్, డిసెంబరు 31: కొత్త సంవత్సరం సంబురాలు చేసుకోవడానికి కేక్‌ల అమ్మకాలకు భలే గిరాకీ ఏర్పడింది. బేకరీలలో కేక్‌ల కొనుగోలుదారుల సందడిగా కనిపించింది. కొందరు వ్యాపారులు బజార్లో టెంట్లు ఏర్పాటు చేసుకొని బాక్సుల్లో కేక్‌ల అమ్మకాలను చేపట్టారు.బేకరీల వద్ద కేక్‌ల కొనుగోళ్లు నడిచాయి.



నూతన సంవత్సరానికి ఆహ్వానం


విద్యుద్దీపాలతో అలంకరించిన నార్సింగి చర్చి

చేగుంటలో

చేగుంట, డిసెంబరు 31: నూతన సంవత్సర వేడుకలకు సర్వం సిద్ధమైంది. ఆదివారం సాయంత్రం నుంచే నూతన సంవత్సర వేడుకలను చేసుకోవడం కోసం యువకులు ఎవరికి వారు తమవంతు ప్రయత్నాలను చేసుకుంటున్నారు. బేకరీలు, మద్యం దుకాణాలు, చికెన్ షాపులు వినియోగదారులతో కిటకిటలాడుతున్నాయి. చేగుంట మండల కేంద్రంలో బేకరీల నుంచి తెచ్చిన కేక్‌లను రోడ్లపైనే స్టాళ్లు ఏర్పాటు చేసి అమ్మకాలు చేస్తున్నారు. చేగుంట, నార్సింగి మండలాలోని పలు చర్చిలు నూతన సంవత్సర వేడుకల కోసం ముస్తాబయ్యాయి. నార్సింగి మండల కేంద్రంలోని ఇండిపెండెంట్ బాప్టిస్ట్ చర్చి విద్యుత్ దీపాలతో అలంకరించగా, ఫాదర్ రూబెన్ ఆధ్వర్యంలో అర్ధరాత్రి నూతన సంవత్సర ప్రత్యేక ప్రార్థనలను ఏర్పాటు చేశారు.


చేగుంటలో రోడ్డుపైనే విక్రయిస్తున్న కేక్‌లు

'హిందీ భాషా పండితులకు టీఆర్‌టీ పరీక్షకు అవకాశమివ్వాలి'

తూప్రాన్, డిసెంబరు 31: హిందీ భాషా పండితులను టీఆర్టీ పరీక్షకు అనుమతించకపోవడంతో భాషా పండితులు తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు హిందీ భాషా పండితులు వి. రాజేశ్వర్, జి. నరేందర్‌లు పేర్కొన్నారు. హిందీ భూషణ్, విశారద,విద్వాన్ పరీక్షల్లో ఉత్తీర్ణులై, పండిత ప్రవేశ పరీక్షల్లో సైతం ఉత్తీర్ణులై ఉపాధ్యాయ శిక్షణను పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. వీరంతా ఉపాధ్యాయ ఉద్యోగ నియామకాలకై దరఖాస్తు చేసుకోగా, వారిని అనర్హులుగా పేర్కొంటు ప్రభుత్వం జీవో 25 జారీ చేపడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ఉద్యోగ ప్రకటనల్లో జీవో నంబర్ 11, 12ల ప్రకారం అనుమతించిన ప్రభుత్వం అకస్మాత్తుగా జీవో నంబర్ 25 ఎందుకు తీసుకువచ్చిందో అర్థం కావడంలేదన్నారు. ప్రభుత్వం మానవతాదృక్పథంతో ఆలోచించి టీఆర్టీకి అనుమతించాలని వారు కోరారు.

అర్ధరాత్రి వరకు రెవెన్యూ గ్రామసభలు

చేగుంట, డిసెంబరు 31: చేగుంట రెవెన్యూ సిబ్బంది శనివారం అర్ధరాత్రి వరకు రెవెన్యూ రెండో గ్రామసభను నిర్వహించారు. డిసెంబర్ 31వ తేదీ చివరి రోజు కావడంతో భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని పూర్తి చేసి రాత్రి వేళలో రైతులకు 1బీ పత్రాలు అందజేశారు. చేగుంటలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద, అనంతసాగర్ గ్రామ పంచాయతీ వద్ద, రుక్మాపూర్ గ్రామ పంచాయతీ వద్ద రైతులకు 1బీ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ సూపరింటెండెంట్ సత్యనారాయణరావు, వీఆర్వో నర్సింలు పాల్గొన్నారు.

తూప్రాన్ సీఐ పరశురాంకు ఘన సన్మానం


సీఐ పరశురాంను సన్మానిస్తున్న యువత

తూప్రాన్, డిసెంబరు 31: తూప్రాన్ పోలీసుస్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ నుంచి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన కె. పరశురాంను పలువురు ఘనంగా సన్మానించారు. తూప్రాన్ పోలీసుస్టేషన్‌లో ఆదివారం పరశురాంను కలిసి ఘనంగా సన్మానించిన అభినందనలు తెలిపారు. తూప్రాన్ యూత్ సభ్యులు పరశురాంను ఘనంగా సన్మానించారు. యాసిన్, జాఫర్, శ్రీకాంత్, బాబీ, వెంకట్, గణేష్, సాయి సమీర్, నాగరాజు, శ్రావణ్, అరుణ్, సంతోష్, సూర్య పాల్గొన్నారు.

'ప్రైవేటు స్కూళ్లలో ఫీజు పెంపు దారుణం'

చేగుంట, డిసెంబరు 31: ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల పెంపు ప్రక్రియ దారుణమని, వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాగి రాములు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన చేగుంటలో ఆదివారం మాట్లాడుతూ తిరుపతిరావు కమిటీ ప్రతిపాదనలను ప్రభుత్వం పట్టించుకోవద్దని, ఏటా పది శాతం ఫీజుల పెంపుతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా నష్టపోతారని పేర్కొన్నారు.

ఇప్పటికే చాలా పాఠశాలల్లో వేల రూపాయల ఫీజులతో విద్యార్థులను పీడిస్తున్నారని తిరుపతిరావు కమిటీ ప్రతిపాదనలు ప్రైవేటు పాఠశాలలకు లాభం చేకూర్చే విధంగా ఉన్నందున వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తిరుపతిరావు కమిటీ ప్రతిపాదనలు ఆమోదిస్తే టీపస్ పక్షాన ఆందోళన చేస్తామని హెచ్చరించారు.


మాట్లాడుతున్న రాగి రాములు

మున్నూరుకాపు సంఘానికి ఉత్తమ సేవా అవార్డు

చేగుంట, డిసెంబరు 31: గడిచిన సంవత్సర కాలంలో ఉత్తమ సేవా కార్యక్రమాలు నిర్వహించిన చేగుంట మున్నూరుకాపు సంఘానికి ఉత్తమ సేవా అవార్డును శనివారం అందజేశారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన సమావేశంలో చేగుంట మున్నూరుకాపు సంఘ సభ్యులకు మెమెంటో అందజేస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలను చేయాలని ఆకాంక్షించారు. శాసన మండల డిప్యూటీ చైర్మన్ మేటి విద్యాసాగర్, 113 సంఘాల అధ్యక్షుడు ఉక్కు సంతోష్, టీఆర్‌ఎస్ యూత్ స్టేట్ సెక్రెటరీ సోమారపు అరుణ్ అవార్డును అందజేశారు. తమ సంఘాన్ని గుర్తించి ఉత్తమ సేవా అవార్డు అందించడంపై చేగుంట మున్నూరుకాపు సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు అందుకున్న వారిలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు ఆకుల సురేందర్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కోశాధికారి ప్రవీణ్, నర్సింలు, అశోక్, సంజీవ్, మహిపాల్ సుధాకర్, లక్ష్మణ్ పాల్గొన్నారు


అవార్డును అందజేస్తున్న శాసన మండలి డిప్యూటీ చైర్మన్

'కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం'

చేగుంట, డిసెంబరు 31: కాంగ్రెస్ పార్టీని నియోజకవర్గ స్థాయిలో బలోపేతం చేయడం కోసం ఆదివారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మండల కేంద్రమైన చేగుంటలోని ఐబీ గెస్ట్ హౌజ్‌లో దుబ్బాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్న భూపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించి యూత్ కాంగ్రెస్ పక్షాన పార్టీ బలోపేతంపై చర్చించారు. 2018వ సంవత్సరంలో పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేస్తూ ఇతర పార్టీల కార్యకర్తలను పార్టీలోకి ఆకర్షించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ఈ సమావేశంలో చేగుంట యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్, నార్సింగి శాఖ అధ్యక్షుడు జెట్టి మహేశ్, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపటి నుంచి గ్రామసభలు

చేగుంట, డిసెంబరు 31: జనవరి 2వ తేదీ నుంచి 10వ తేదీ వరకు గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అనిల్‌కుమార్ తెలిపారు. జనవరి 2 న చేగుంట,నార్సింగి, గోవిందాపూర్, రాంపూర్, ఉల్లితిమ్మాయిపల్లి, పోతాన్‌పల్లి, 3వ తేదీన చెట్లతిమ్మాయిపల్లి, గొల్లపల్లి, పెద్దశివనూర్, చిటోజిపల్లి,నర్సంపల్లి, 4వ తేదీన పొలంపల్లి, ఉప్పరిపల్లి, రెడ్డిపల్లి, మక్కరాజ్‌పేట, కసాన్‌పల్లి, 5వ తేదీ రుక్మాపూర్, చిన్నశివనూర్, చందాయిపేట, 6వ తేదీ అనంతసాగర్, ఇబ్రహీంపూర్, కర్నాల్‌పల్లి, 8వ తేదీ బోనాల, 9వ తేదీ వడియారం, కొండాపూర్, వళ్లూరు గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తున్నామని ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామసభలను ప్రత్యేక అధికారుల ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నాచగిరిలో వైభవంగా అధ్యాయనోత్సవాలు



నాచగిరి లక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో అధ్యాయనోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

వర్గల్, డిసెంబరు 31: వర్గల్ మండల నాచగిరి లక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా అధ్యయనోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు ఆలయ మండపంలో నవకలశ స్నపనం, తిరుమంజనం, పంచోపనిషతోలు, ద్రావిడ ప్రభంద పారాయణములు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనృసింహస్వామివారికి తిరువీధి ఉత్సవములు, నివేదనతో పాటు తదితర పూజా కార్యాక్రమాలు జరిగాయి. ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారి దర్శనం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొట్టాల యాదగిరి, ఆలయ కార్య నిర్వహణాధికారి సుధాకర్‌రెడ్డితో పాటు ఆలయ ధర్మకర్తలు చెంద్రారెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.

తల్లీబిడ్డలను సురక్షితంగా

గమ్యానికి చేర్చడమే లక్ష్యం

- 102 జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జాన్ షాహిద్

సంగారెడ్డి అర్బన్, డిసెంబరు 31: తల్లిబిడ్డలను సురక్షితంగా గమ్యానికి చేర్చడమే లక్ష్యమని 102 జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జాన్ షాహిద్ అన్నారు. 102 అమ్మఒడి వాహనాలు సంగారెడ్డి జిల్లాలో ప్రారంభించి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఆదివారం సంగారెడ్డిలోని 102 కార్యాలయంలో కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా జాన్ షాహిద్ మాట్లాడుతూ జిల్లాలో 102 అమ్మఒడి వాహనాల వల్ల తల్లిబిడ్డలను సురక్షితంగా హాస్పిటల్ నుంచి ఇంటికి, గర్భిణులను ఆస్పత్రిలో చేర్చి మొత్తం 3517 మందికి సేవలు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ సురేష్ కుమార్ మరియు సిబ్బంది గిరిబాబు, శివుడు, రజినీకాంత్, మురాడ్ తదితరులు పాల్గొన్నారు.

సురక్షితంగా ఇంటికి చేర్చడమే కర్తవ్యం

– శివుడు, 102 సిబ్బంది

102 సంస్థలో పని చేయడం ఎంతో గర్వంగా ఉంది. తల్లిబిడ్డలను సురక్షితంగా వారి ఇంటి వద్దకు చేర్చడం, డెలివరీ సమయంలో హాస్పిటల్‌కి తరలించడం నా ప్రథమ కర్తవ్యం.

విధులు సంతృప్తిగా ఉన్నాయి

– గిరిబాబు, 102 సిబ్బంది

102 సంస్థలో పనిచేయటం ఈ రోజుతో ఒక సంవత్సరం పూర్తయింది. తల్లిబిడ్డలను సురక్షితంగా వారి ఇంటివద్దకు చేర్చిన తరువాత వారి ఆనందం చూస్తే నాకు ఉద్యోగం పట్ల చాలా సంతృప్తి కలిగిస్తుంది.



102 కార్యాలయంలో కేక్‌ను కట్ చేస్తున్న సిబ్బంది

తెలంగాణ చరిత్రంతా భూపోరాటలపైనే

- నేడు రాష్ట్రంలో అరాచక పాలన
- వేములఘాట్ వీరుల పోరాటంపై డాక్యుమెంటరీ చేస్తాం
- డీపీఆర్ కోసం రైతులతో కలిసి కలెక్టరేట్ ముట్టడికి సిద్ధం
- మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ



వేములఘాట్ దీక్షలకు సంఘీభావం ప్రకటించిన దామోదర, ముత్యంరెడ్డి తదితరులు

తొగుట, డిసెంబరు 31: తెలంగాణ చరిత్ర మొత్తం భూపోరాటపైనే కొనసాగిందని, రాష్ట్రం ఏర్పాడ్డాక నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ బలవంత భూసేకరణ చేస్తూ అరాచక పాలన కొనసాగిస్తున్నారని మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ మండిపడ్డారు. ఆదివారం మధ్యాహ్నం తొగుట మండలం మల్లన్నసాగర్ ముంపు గ్రామమైన వేములఘాట్ గ్రామంలో భూనిర్వాసితులు చేపట్టిన రిలే దీక్షలకు ఆయన సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. వేములఘాట్ గ్రామస్థులు న్యాయస్థానంను నమ్ముకొని ధర్మం వైపు ఉన్నరని విజయం తప్పకుండా వారిని వరిస్తుందని చెప్పారు. సమైఖ్య రాష్ట్రంలో కూడా ఇంత నిర్బంధాన్ని చూడలేదన్నారు. ఆర్టీఏ చట్టం ద్వారా తెలంగాణ సమాజానికి కనీస సమాచారమందిస్తలేరని ఆవేదన వ్యక్తం చేశారు. భూసేకరణ చాలా సున్నితమైన అంశం అన్నారు. ప్రభుత్వం 123 జీవో పేరుతో దళారి వ్యవస్థను తీసుకువచ్చి 14 గ్రామాల రైతులను బలవంతంగా లాక్కుందని ఆరోపించారు. ప్రభుత్వ దమన నీతిపై హైకోర్టును రైతులు ఆశ్రయిస్తే జీవోనే లేకుండా కోర్టు కొట్టివేసిందని చెప్పారు. అయినప్పటికీ ప్రభుత్వం భూసేకరణ విషయంలో తప్పులు చేస్తూనే ముందుకు పోతున్నదని, న్యాయస్థానంలో ఎప్పటికీ ధర్మమే గెలుస్తుందన్నారు. 2013 వరకు ప్రభుత్వాలు భూసేకరణ విషయంలో తప్పులు చేస్తూనే పోయాయన్నారు. 20 ఏళ్ల పాటు సుదీర్ఘమైన ఆలోచన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం 2013లో కొత్త భూసేకరణ చట్టం తీసుకువచ్చి పార్లమెంట్‌లో బిల్లుపెట్టి ఆమోదం పొందిందని అప్పుడు కేసీఆర్ పార్లమెంట్‌లో మెంబర్‌గా కొనసాగుతున్నాడని గుర్తు చేశారు. అప్పుడు చట్టాన్ని ఒప్పుకున్న కేసీఆర్ ఇప్పుడు చట్టాలు కాదని దొంగ జీవాలు తేవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మార్కెట్ వ్యాల్యును ప్రతి ఆరు నెలలకోమారు రివైజ్ చేయాలని చట్టం చెబుతూనే ఉందన్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడి మూడున్నరేళ్లయినా ఇంతవరకు రివైజ్ చేయలేదన్నారు. సింగూరు ప్రాంతంలో ప్రాజెక్ట్ కోసం భూసేకరణలో భాగంగా భూములు కోల్పోయినా రైతులకు నష్టపరిహారం ఇవ్వడంతోపాటు పునరావాసం, గుడికి గుడి, బడికి బడి కట్టిచ్చామని పేర్కొన్నారు. ఎవరికైనా నష్టపరిహారం తక్కువ వచ్చిందని కోర్టును ఆశ్రయిస్తే కోర్టు తీర్పు మేరకు చెల్లించామని చెప్పారు. మార్కెట్ వ్యాల్యును రివైజ్ చేయాల్సిన బాధ్యత ప్రతి ప్రభుత్వంపై ఉన్నదన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా పాలమూరు ఎత్తిపోతల, కాళేశ్వరం, మిషన్ కాకతీయ మొత్తం ఇరిగేషన్ శాఖకు సంబంధించినవేనని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సొంత జిల్లా, ఇరిగేషన్ శాఖ మంత్రి హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలో తమకు అన్యాయం జరుగుతుందని 575 రోజులుగా దీక్షలు చేస్తుంటే పట్టించుకోకుండా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. హైకోర్టు ఆదేశానుసారం గ్రామంలో గ్రామ సభపెట్టిన అధికారులు ఇంతవరకు ప్రాజెక్ట్‌కు సంబంధించి డీపీఆర్ ఎందుకు బహిర్గతం చేయడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రితో చర్చలు జరిపినా న్యాయం జరగలేదని ఎలుగెత్తి చాటి జాతీయ స్థాయి పోరాటానికి వేములఘాట్ గ్రామస్థులు తెరలేపారని కొనియాడారు. డీపీఆర్ కోసం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ముట్టడికి రైతులతోపాటు వెళ్లడానికి తాను తయారుగున్నానని స్పష్టం చేశారు. 1940లో ఆనాడు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, చాకలి ఐలమ్మ దొరలకు వ్యతిరేకంగా భూపోరాటాలు చేస్తే నేడు వేములఘాట్ గ్రామస్తులు ఆత్మగౌరవం కోసం పోరాటం చేస్తున్నారని కొనియాడారు. వారి చరిత్రను చక్కని డాక్యుమెంటరి తీస్తామని చెప్పారు. అంతకు ముందు గ్రామంలోని మైసమ్మ దేవాలయం వద్ద కొబ్బెరకాయ కొట్టి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి చెరుకు ముత్యంరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయలు బెల్లం నాయక్, చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, శ్రావణ్, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

మీ దినచర్య దాచే దైనందినీని నేను

- ప్చ్.. నన్ను చాలా మంది మరిచిపోయారు
- నా విలువ తెలిసినవాళ్లే ఇంకా రాస్తున్నారు
- కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న వేళ కనుమరుగవుతున్న డైరీ స్వగతం

మెదక్ అర్బన్, డిసెంబరు 31: హాయ్ ఫ్రెండ్స్.. బాగున్నారా.. ఏంటి అలా చూస్తున్నారు..! నన్ను గుర్తుపట్టడం లేదా.! నేను డైరీని.. అదే.. ప్రతినిత్యం దినచర్యనంతటినీ దాచి ఉంచే దైనందినీని. ప్చ్..! ఏం చేస్తాం ఒకప్పుడు కొత్త ఏడాది వస్తుందంటే ముందుగా నా గురించే ఆలోచించేవారు. నాలో చివరి పేజీలు దగ్గర పడుతున్న కొద్దీ రాసేవారి మనస్సు భారంగా మారేది. ఏడాదంతా ప్రతి రోజూ తోడుండే నన్ను విడిచిపెట్టడానికి వారికి మనసొప్పేది కాదు. 365 రోజుల్లో ప్రతి రోజూ పొద్దున లేచింది మొదలు రాత్రి దాకా ఏం చేశారో ఆ రోజు ప్రత్యేకంగా ఏం జరిగిందో పడుకునే ముందు నాతో పంచుకునేవారు. మనసులోని భావాలను, బాధలను సంతోషాలను, ఆశ్చర్యాలను, చిలిపి సంగతులను ఇలా ఎన్నో హావభావాలను నాలో ఆకర్షించేవారు. పాత ఏడాది గడవగానే కొత్త ఏడాది కొత్త డైరీతో ప్రారంభించేవారు. పాత డైరీతో పనైపోయిందని పడేసేవారు కాదు.



తమ అల్మారాల్లో, లేదంటే స్యూట్‌కేస్‌లోనూ భద్రంగా పెట్టేవారు. అలా ఏళ్లు గడిచినా తమ జ్ఞాపకాలు గుర్తొచ్చినప్పుడల్లా నన్ను తెరిచి తమ మధుర క్షణాలను మరో సారి ఆస్వాదించేవారు. ఆ రోజుల్లోకి వెళ్లి ఆ నాటి గమ్మత్తైన క్షణాలను కళ్ల ముందుకు తెచ్చుకునేవారు. సాధించిన విజయాలను, కుంగిపోయిన రోజులను, నింగికెగిసిన సంతోషాలను ఇలా నాలో దాచుకున్న ఎన్నో స్మృతులను తరచి తరచి చూసుకుంటూ ఆనంద భాష్పాలను కళ్లలో నింపుకునేవారు. కేవలం జ్ఞాపకాలను పంచేందుకు కాదండోయ్ ఎన్నో ప్రముఖమైన విషయాలను గుర్తుచేసే దాన్ని కావాల్సిన ముఖ్యమైన సమాచారాల్ని ఎప్పుడు కావాలంటే అప్పుడు తీసిచ్చేదాన్ని ఏదైనా సంఘటన జరిగిన రోజున తానేం చేశారో ఇట్టే చెప్పేసేదాన్ని. తమకు ఇష్టమైన వారి పుట్టినరోజులు, తమను వీడిపోయిన వారి తీపిగుర్తులను నాలోనే దాచుకునేవారు. కనీసం తన ప్రాణస్నేహితుడికి తన జీవన సహచరికి చెప్పుకోలేని మనస్సులోని మాటలను నాతో పంచుకునేవారు. ఇలా నా గురించి నా గతం గురించి ఎన్నో స్మృతులున్నాయి.

పదేళ్లుగా డైరీ రాస్తున్నా



పదేళ్లుగా డైరీ రాస్తున్నాను. దీంతో చాలా ఉపయోగాలున్నాయి. చిన్నచిన్న పనులను మరిచిపోకుండా గుర్తు చేస్తుంది. రాయడంతో పాటు ప్రతీ ఏడాది కొత్త సంవత్సరం రోజున కొత్త డైరీని కొనుగోలు చేస్తుంటాను.

–రాజేశ్వర్

డైరీ రాయడం నా హాబీ



ప్రతిరోజూ దినచర్యను రాత్రి పడుకునే ముందు డైరీ రాసుకుంటాను. కొన్నేళ్లుగా డైరీ రాయడం హాబీగా మారింది. రేపు చేయాల్సిన పనుల గురించి కూడా రాస్తుంటాను. ఇలా రాయడం చాలా ఉపయోగకరంగా ఉంది.

–ఎం. చంద్రశేఖర్, ప్రభుత్వ ఉద్యోగి

భార్యపై కొడవలితో దాడి-చేసిన శాడిస్టు భర్త

రాయపోల్, డిసెంబరు 31: భార్యపై ఓ శాడిస్టు భర్త కొడవలితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఆదివారం రాయపోల్ మండలం రామారం గ్రామంలో చోటు చేసుకున్నది. బాధితురాలి కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గ్రామానికి చెందిన రెడ్డమైన లక్ష్మణ్ ప్రవర్తన సరిగా లేక పోవడంతో భార్య మంజుల భర్తను నిలదీసింది. దీంతో అసహనానికి లోనైన భర్త లక్ష్మణ్ భార్యపై కొడవలితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటనలో మంజుల గదవ భాగంలో కొడవలి ఘాటు ఏర్పడి, తీవ్రంగా రక్తం కారింది. వెంటనే ఆమె బంధువుల సహకారంతో రాయపోల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసింది. నిందితుడిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



భర్త చేతిలో గాయపడిన మంజుల



మల్లన్నను వేడుకుంటున్న యువతి

మము కాపాడు మల్లన్నా..

చేర్యాల, డిసెంబరు 31: కోరమీసాల కొమురవెల్లి మల్లన్నను దర్శించుకునేందుకు ఆదివారం వందలాదిమంది భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలు రద్దీగా మారాయి. తలనీలాలు సమర్పించి ఆలయ కోనేరులో స్నానమాచరించిన అనంతరం భక్తులు మల్లన్నకు బోనం నివేదించి పట్నాలు వేశారు. స్వామివారిని దర్శించుకుని బండారి, పట్టువస్త్రాలు, ఒడిబియ్యం అందించి మొక్కులు తీర్చుకున్నారు. తమ కోరికలు నెరవేర్చమని వేడుకుంటూ ఆలయ ప్రాంగణంలోని గంగరేగుచెట్టుకు ముడుపులు కట్టారు. అలాగే మల్లన్న సహోదరి ఎల్లమ్మ తల్లికి కల్లుశాఖ పెట్టి బోనం నివేదించి ఒడిబియ్యం పోసి వేడుకున్నారు. సంవత్సరాంతం కావడంతో భక్తులు అధికసంఖ్యలో తరలిరావడంతో క్యూలైన్లలో భక్తులు బారులుతీరి పడిగాపులు కాశారు. ఆర్జితసేవలు, మొక్కుబడులు, ప్రసాద విక్రయాలు, వసతిగదుల అద్దె తదితరాల ద్వారా సుమారు రూ.5లక్షలు ఆదాయం సమకూరినట్లు ఆలయవర్గాలు తెలిపాయి. భక్తులకు ఇక్కట్లు కలగకుండా ఉండేందుకు సూపరింటెండెంట్లు నీల శేఖర్, రావుల సుదర్శనం, ఉద్యోగులు బత్తిని పోచ య్య, మ్యాకల పోచయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



పట్నం వేసి మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

2017 తిరిగిరాని జ్ఞాపకాలమ్

ఎన్నో చేదు, తీపి జ్ఞాపకాలను మిగిల్చి.. మరెన్నో కొత్త ఒరవడులకు బాటలు వేసి, పలు చరిత్రాత్మక ఘట్టాలకు వేదికైన 2017 కాలగర్భంలో కలిసిపోయింది. గడిచిన ఏడాదిలో ఉమ్మడి మెదక్ జిల్లాలో సాంఘిక, సామాజిక, రాజకీయ మార్పులు చోటు చేసుకున్నాయి. ఎన్నో ఘటనలకు నిలయమైన 2017లోని ముఖ్య ఘట్టాలు జిల్లాల వారీగా మీకోసం..

సిద్దిపేట జిల్లా

మార్చి

3: దుబ్బాక ఎస్‌ఐ చిట్టిబాబు పోలీస్‌స్టేషన్ క్వార్టర్స్‌లో భార్య రేఖను రివాల్వర్‌తో కాల్చి చంపి, తర్వాత తానూ కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మొదట ఉన్నతాధికారుల వేధింపులే ఇందుకు కారణమన్న ఆరోపణలు వచ్చాయి. కానీ తర్వాత కుటుంబ కలహాలే కారణమని కుమారుడు ప్రేమ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సమస్య సద్దుమనిగింది.



ఏప్రిల్

6: దుబ్బాక బీసీ కాలనీలో మంత్రాల నెపంతో భార్యభర్తలు కడవెర్గు సుదర్శన్, బాలమణిపై దాడి చేశారు. అనంతరం కిరోసిన్ పోసి నిప్పంటించి, సజీవ దహనం చేశారు. అసలు విషయం భూవివాదమని విచారణలో తేలింది. ప్లాట్ స్థలం విషయంలో అన్నదమ్ముల గొడవలు, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇందుకు కారణం.

జూన్

14: ఉదయం 11 గంటలకు కుకునూరుపల్లి ఎఐ ప్రభాకర్‌రెడ్డి పోలీస్ క్వార్టర్స్‌లో ఆత్మహత్య చేసుకున్నారు. మామూళ్ల కోసం ఉన్నతాధికారుల వేధింపులే ఇందుకు కారణమన్న ఆరోపణలు మొదట వెల్లువెత్తాయి. ఈ విషయం తెలియగానే వివిధ పక్షాల ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఎదుట రాజీవ్ రహదారిపై పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. తదనంతర పరిణామాలు రాష్ట్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. ఎస్‌ఐ మిత్రులు వివాహేతర సంబంధంతో ఏర్పడిన గొడవల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. వివాదానికి కారణమైన శిరీషపై ఎస్‌ఐ అత్యాచారయత్నం చేశాడని, అది బయటపడుతుందన్న భయంతో ఆత్మహత్య చేసుకున్నాడని ఉన్నతాధికారుల విచారణలో వెల్లడైంది.

20: కొండపాకలో గొర్రెల పంపిణీ పథకానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం సరఫరా చేసిన గొర్రెలను పెంచితే మూడేళ్లలో మంద మూడింతలవుతుందని సీఎం చెప్పారు.





అక్టోబరు

17: మల్లన్నసాగర్ ముంపు గ్రామం వేములఘాట్‌లో భూనిర్వాసితుల రిలే నిరాహారదీక్షలు 500 రోజులకు చేరాయి. 2013 చట్టం ప్రకారమే భూసేకరణ చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తూ హైకోర్టులో కేసులు వేశారు. 500వ రోజు దీక్షలో టీజేఏసీ చైర్మన్ కోదండరామ్ మాట్లాడారు.

11: దుద్దెడ శివారులో సిద్దిపేట కలెక్టర్, సీపీ కార్యాలయాలు, మెడికల్ కాలేజీ భవనాల నిర్మాణానికి ముఖ్యమంత్రి కేసీఆర్ భూమిపూజ చేశారు. అనంతరం సిద్దిపేటలో భారీ బహిరంగ సభ జరిగింది. 2016లో ఇదే తేదిన వచ్చి సిద్దిపేట జిల్లాను ప్రారంభించారు. సరిగ్గా ఏడాది తర్వాత మళ్లీ వచ్చారు. తాను శంకుస్థాపన చేసిన భవనాలను 2018 అక్టోబర్‌లో మళ్లీ వచ్చి ప్రారంభిస్తానని చెప్పారు.



నవంబరు





24: దుద్దెడ శివార్లలో శిక్షణ విమానం గాలిలో పేలి కూలింది. పైలట్ ప్యారాచూట్ సహాయంతో కిందికి దిగి ప్రాణాలతో బయటపడింది. అటవీ ప్రాంతంలో కూలడంతో పెను ప్రమాదం తప్పింది. కాగా హకీంపేట ఎయిర్‌ఫోర్స్ అకాడమీ నుంచి బయల్దేరిన ఈ శిక్షణ విమానాన్ని మహిళా పైలెట్ రశీ రహేనా ఇటువైపు తీసుకొచ్చింది. సిగ్నల్స్ సమస్యతో విమానం కుప్పకూలి దగ్ధమైంది.

డిసెంబరు

3: జగదేవ్‌పూర్ మండలం దౌలాపూర్‌కు చెందిన పీజీ విద్యార్థి మురళి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రభుత్వ ఉద్యోగం వచ్చే అవకాశం లేదని మనస్తాపానికి గురై బలవన్మరణం పొందాడు. ఈ ఘటనతో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం తరఫున మంత్రి హరీశ్‌రావు మురళి కుటుంబానికి రూ. పది లక్షలు అందజేశారు.

19: అక్కన్నపేట మండలం పోతారం (జే) గ్రామ పంచాయితీ పరిధిలోని తురకవాని కుంటలో రైతు, టీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు గుండం భగవాన్‌రెడ్డి, కుమారుడు ప్రేమ్‌చందర్‌రెడ్డి, కుమార్తె రోజా మృతిచెందారు. తెల్లవారుజామున భార్యతో సహ ఇద్దరు పిల్లలకు పురుగుల మందు తాగించిన భగవాన్‌రెడ్డి ఇంట్లో ఉరేసుకుని మృతి చెందాడు. భార్య రాజవ్వ చికిత్స పొందుతున్నది. భగవాన్‌రెడ్డి రాసిన సూసైడ్ నోట్‌లో అప్పుల బాధతో ఈ చర్యకు పాల్పడినట్లు పేర్కొన్నారు.

22: యాదాద్రి జిల్లా రాజపేట ఫౌల్ట్రీఫాంలో పనిచేస్తున్న జగదేవ్‌పూర్ మండలం మునిగడపకు చెందిన బాలరాజ్ కుంటుంబంలోని ఏడుగురు ఆహారంలో విషం కలుపుకుని మృతిచెందారు. ఈ ఘటనలో బాలరాజుతో పాటు భార్య తిరుమల, కుమార్తె శ్రావణి, కుమారులు చింటు, బన్ని, అత్త భారతమ్మ, మామ బాలనర్సింహులు మృతి చెందారు. ఆర్థిక ఇబ్బందులే ఈ బలవన్మరణానికి కారణం.



మృతిచెందిన ప్రేమ్‌చందర్‌రెడ్డి, రోజా(ఫైల్)

మెదక్ జిల్లా

జనవరి

23: పాపన్నపేట మండలం కొత్తపల్లికి చెందిన డిగ్రీ విద్యార్థి ప్రశాంత్ తోటి స్నేహితులతో కలిసి హవేళీ ఘణపూర్‌లోని దేవుని చెరువులో స్నానానికి వెళ్లారు. ప్రమాదవశాత్తు నీట మునిగి మృతిచెందిన ప్రశాంత్ మృతదేహం లభ్యం కాకపోవడంతో తల్లిదండ్రులు మెదక్‌లోని కలెక్టరేట్‌కు వచ్చి జేసీ సురేష్‌బాబు కాళ్లపై పడి ప్రాధేయపడ్డారు.



మార్చి



1: నార్సింగి మండలం జప్తి శివునూర్‌లో సెక్స్ వర్కర్ల కాలనీపై రాత్రి పోలీసులు ఆకస్మిక దాడులు జరిపి సుమారు 70మందిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు.

ఏప్రిల్

19: టీఆర్ఎస్ ఆవిర్భావ సభ కోసం నిధుల సేకరన కోసం మంత్రి హరీశ్‌రావు, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి మెదక్‌లోని చంద్రభవన్ హోటల్‌లో టీ అమ్మారు. దీంతో హోటల్ నిర్వాహకులు మంత్రికి రూ. లక్షా 10 వేల మొత్తాన్ని విరాళంగా ఇచ్చారు.



జూలై



2: సెలవు రోజు అధికారులు విశ్రాంతి తీసుకుంటారు. కానీ మెదక్ కలెక్టర్ వారాంతంలో కుటుంబీకులతో కలిసి వ్యవసాయ పనుల పరిశీలనకై వెళ్తుంటారు. మెదక్ మండలం అవుసులపల్లిలో ఓ రైతు పొలంలో కలెక్టర్ భారతిహోళికెరి వరి నాట్లు వేశారు.

13: పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు రామాయంపేట మండలం ఝాన్సిలింగాపూర్ వెళ్తూ రోడ్డుపక్కన పొలంలో నాట్లు వేస్తున్న కూలీలను చూసి డిప్యూటీస్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి తన వాహనం నుంచి దిగి పొలంలోకి వెళ్లారు. కూలీలతో కలిసి వరినాట్లు వేశారు.

సెప్టెంబరు



25: భూప్రక్షాళన కార్యక్రమాన్ని పరిశీలించేందుకు గవర్నర్ నరసింహన్ మెదక్ మండలం పాషాపూర్ గ్రామానికి వచ్చారు. అక్కడ రైతులతో మాట్లాడి సమీపంలోని గుడిసెల్లోకి వెళ్లి వారి సమస్యలు, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ఆరా తీసారు.

నవంబరు

9: నిజాంసాగర్, ఎస్సారెస్పీకి ప్రభుత్వం సింగూరు నుంచి నీటిని విడుదల చేసింది. సుమారు 15 రోజుల పాటు జిల్లా మీదుగా మంజీరా జలాలు తరలివెళ్లాయి. ఈసందర్భంలో పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వనదుర్గామాత ఆలయం జలదిగ్బంధంలో చిక్కుకుంది. వరద ఉధృతి కొనసాగినంత కాలం అమ్మవారి దర్శనాన్ని నిలిపివేసారు.



సంగారెడ్డి జిల్లా

జనవరి

24: సంగారెడ్డి మండలం ఇస్మాయిల్‌ఖాన్ పేటలో కాటమరాయుడు సినిమా షూటింగ్ జరిగింది. షూటింగ్‌లో పాల్గొన్న హీరో పవన్ కళ్యాణ్‌ను చూడడానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.



మార్చి

9: మూడేళ్లలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేల పనితీరుపై ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ రహస్యంగా రెండు సార్లు నిర్వహించిన సర్వే ఫలితాలను వెల్లడించడం కలకలం రేపింది. ఈ సర్వేలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ సంగారెడ్డి జిల్లాలో మొదటి స్థానంలో ఉండగా, ఉమ్మడి మెదక్ జిల్లాలో మూడోస్థానంలో నిలిచారు. మొదటి స్థానంలో గజ్వేల్ ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి కేసీఆర్, రెండోస్థానంలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, నాలుగో స్థానంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, చివరి స్థానాల్లో అందోలు, పటాన్‌చెరు ఎమ్మెల్యేలు బాబుమోహన్, మహిపాల్‌రెడ్డి ఉండడం చర్చనీయాంశమైంది.

ఏప్రిల్



26 : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు రెండు దశాబ్దాల తర్వాత సంగారెడ్డి శివారులోని మల్కాపూర్‌లోని గోకుల్ ఫంక్షన్ హాల్‌లో ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు జరిగిన ఈ సమావేశాల్లో కేంద్ర మంత్రులు హన్సీరాజ్ గంగరాజ్, బండారు దత్తాత్రేయ, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, జాతీయ ప్రధాన కార్యదర్శులు మురళీధర్‌రావు, సౌధాన్‌సింగ్, శాసనసభ పక్షనేత కిషన్‌రెడ్డి పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

మే



26 : సంగారెడ్డిలో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఒక్కో రైతుకు రూ.2లక్షల రుణమాఫీని ఏకకాలంలో అమలు చేస్తామని ప్రకటించారు. సమావేశంలో జిల్లా ముఖ్య నేతలు దామోదర్ రాజనర్సింహ, గీతారెడ్డి, సునీతారెడ్డి, జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జూన్

1: సంగారెడ్డిలో నిర్వహించిన కాంగ్రెస్ ప్రజాగర్జన సభలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఇందిరమ్మను పార్లమెంట్‌కు గెలిపించిన ఈ జిల్లా ప్రజలే ఇప్పుడు కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని రాహుల్‌గాంధీ కోరారు.

2 : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డిలో జరిగిన వేడుకలలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పీ.సింగ్ పాల్గొన్నారు. అవతరణ, స్వాతంత్ర్య వేడుకలకు మంత్రులు మాత్రమే హాజరై పతాకావిషరణ చేయడం సాంప్రదాయంగా వస్తున్నది. అయితే గత ఏడాది జిల్లాలో పునర్విభజన జరగడంతో జిల్లాకో మంత్రి లేకుండా పోయారు. దాంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వచ్చి పతాకావిష్కరణ చేసి, జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడం చర్చనీయాంశమైంది.

15 : వర్షాకాలం ప్రారంభంలోనే కూరిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాలు జలమయయ్యాయి. సంగారెడ్డిలోని కాలనీలు, ఇళ్లలోకి నీళ్లు వచ్చాయి. పలు చోట్ల చెట్లు, స్తంభాలు విరిగి పోయాయి. రాయికోడ్ మండలం సిరూర్‌లో పిడుగు పడి గేదె మరణించింది.

17: దేశంలోనే మొట్టమొదటి మెడికల్ డివైజ్ పార్కు అమీన్‌పూర్ మండలం సుల్తాన్‌పూర్‌లో ఏర్పాటైంది. 250 ఎకరాల్లో ఏర్పాటైన ఈ పార్కును నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు, ఐటీ శాఖ కే తారక రామారావు ప్రారంభించారు.





జూలై



29 : గుమ్మడిదల మండలం అన్నారంలో ప్రీమియర్ సోలార్ పరిశ్రమ విస్తరణ, 200 ఎంవీ ఆటోమేటిక్ సోలార్ మ్యాడుల్స్ యూనిట్‌ను రాష్ట్ర రవాణా మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి ఐటీ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు.

ఆగస్టు



17: మెడికల్ కాలేజీని సిద్దిపేటకు తరలించారంటూ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంగారెడ్డిలో చేపట్టిన ఆమరణ దీక్షను పోలీసులు భగ్నం చేసి, అదుపులోకి తీసుకున్నారు. అంతకుముందు కాంగ్రెస్ కార్యకర్తలు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.



28 : సంగారెడ్డి మండలం ఇస్మాయిల్‌ఖాన్‌పేటలో నిర్మించిన పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ప్రారంభించారు.

సెప్టెంబరు

6 : పుల్‌కల్ మండలం బొమ్మారెడ్డిగూడెంలో 2015 నవంబరు 28న బోరు బావి గుంతలో పడి బాలుడు బైరు రాకేశ్(3) మృతిచెందడానికి కారణమైన వారికి మెదక్ సెషన్స్ కోర్టు జడ్జి వాణి శిక్ష విధించారు. భూమి యాజమాని కుమ్మరి రాములు, రిగ్గు యజమాని కావటి వెంకటేశ్‌కు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 10,000 జరిమానా విధిస్తూ జడ్జి వాణి తీర్పు ఇచ్చారు.

అక్టోబరు

17 : ఆర్థిక ఇబ్బందులతో అమీన్‌పూర్‌లో ఓ కుటుంబం ఆత్మహత్య చేసుకోవడం సంచలనమైంది. షేర్ బ్రోకర్‌గా పని చేసే ప్రభాకర్‌రెడ్డి ఆర్థికంగా దెబ్బతినడంతో మార్గం మధ్యలోనే విషం కలిపిన కూల్ డ్రింక్‌ను అందరికి ఇచ్చి, తాను తాగి మరణించడం హృదయ విదారకంగా మారింది.



నవంబరు



1 : కులమత రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని కాకినాడ శ్రీపీఠం అధిపతి స్వామి పరిపూర్ణానంద పిలుపునిచ్చారు. నారాయణఖేడ్‌లో 300 ఏళ్ల నాటి చరిత్ర ఉన్న రామాలయ జీర్ణోద్ధరణ చేపట్టాలన్నారు. ఇక్కడి తహసీల్ మైదానంలో వేలాదిమంది ప్రజల సమీక్షంలో రాష్ట్రీయ హిందూసేన ఆవిర్భావాన్ని స్వామి పరిపూర్ణానంద ప్రకటించారు.

డిసెంబరు



27: మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా-2017 ఎస్మా వోలోదర్ రామచంద్రాపుం మండలం వెలిమెలలోని గాడియం అంతర్జాతీయ పాఠశాలకు వచ్చారు. హింసాత్మక చర్యల నుంచి బాల బాలికలకు రక్షణ కల్పించాలని ఆమె సూచించారు.

రక్త సంబంధాలు



Panditi
Meenakshi pavan
Senior Faculty

ప్రస్తుత పోటీ పరీక్షల్లో రక్తసంబంధాలపై మూడు లేదా నాలుగు ప్రశ్నలు తప్పనిసరిగా ఉంటున్నాయి. వివిధ ప్రశ్నల తీరును అభ్యర్థి సులువుగా అర్థంచేసుకొని స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలనే ఉద్దేశంతో ఈ టాపిక్‌కు సంబంధించి ఐదు విధాల ప్రశ్నలను, వివరణలను అందిస్తున్నాం. ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో అభ్యర్థి నూరు శాతం మార్కులు సాధించడానికి రక్త సంబంధాలపై (fundamentals) పూర్తి అవగాహన అవసరం. కొన్ని ముఖ్య ఫండమెంటల్స్‌ను ఈ దిగువ తెలియజేస్తున్నాం. అభ్యర్థి జాగ్రత్తగా అవగాహన చేసుకొని సమాధానాన్ని గుర్తించాలి.

ఫండమెంటల్స్

1. తల్లి సోదరుడు - మేనమామ
2. మేనమామ భార్య - అత్తయ్య
3. తండ్రి సోదరి - మేనత్త
4. మేనత్త భర్త - మామయ్య
5. భార్య లేక భర్త తండ్రి - మామగారు
6. భార్య లేదా భర్త తల్లి - అత్తగారు

ఈ ఆరు సంబంధాలు చాల జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలి.

తండ్రి సోదరుడు - పెదనాన్న లేదా చిన్నాన్న
తల్లి లేదా తండ్రి కుమారుడు - సోదరుడు
తల్లి లేదా తండ్రి కుమార్తె - సోదరి
తల్లి లేదా తండ్రి ఏకైక కుమారుడు - అతనే (Himself)
తల్లి లేదా తండ్రి ఏకైక కుమార్తె - ఆమెనే (Herself)
తల్లి తల్లి - అమ్మమ్మ
తండ్రి తల్లి - నాయనమ్మ
తల్లి సోదరి - పెద్దమ్మ లేదా చిన్నమ్మ లేదా పినతల్లి
కుమారుని భార్య - కోడలు
కుమార్తె భర్త - అల్లుడు
మేనత్త లేదా మేనమామ కుమారుడు - కజిన్
మేనత్త లేదా మేనమామ కుమార్తె - కజిన్
భర్త లేదా భార్య సోదరి -వదిన లేదా మరదలు
భర్త సోదరుడు - బావ లేదా మరిది
భార్య సోదరుడు - బావమరిది
అన్న భార్య - వదిన
తమ్ముని భార్య - మరదలు
సోదరి భర్త - బావ
మా తాతగారి ఏకైక కుమారుడు - తండ్రి
చెప్పుతున్న వ్యక్తి సోదరి కొడుకు - మేనల్లుడు
పురుషుడు సోదరి కూతురు - మేనకోడలు
అయినప్పుడు
చెప్పుతున్న వ్యక్తి సోదరుడి కుమారుడు - మేనల్లుడు
స్త్రీ అయినప్పుడు సోదరుడి కుమార్తె - మేనకోడలు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమారుడు - మనవడు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమార్తె - మనుమరాలు

మోడల్ - 1

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలు డైరెక్ట్‌గా గాని అంటే ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, పార్కులో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, రోడ్డుపై వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ రేడియో వింటున్న వ్యక్తిని చూపిస్తూ అని ఈ విధంగా ఇన్‌డైరెక్ట్‌గా గాని ఉంటాయి. కాబట్టి అభ్యర్థి చాల నిశితంగా పరిశీలిస్తూ అవగాహన చేసుకొని పూర్తిగా జాగ్రత్తగా సమాధానం గుర్తించాల్సి వుంటుంది.

1. ఫొటోలో గల ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు" అయిన అజయ్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) తండ్రి బి) కుమారుడు
సి) సోదరుడు డి) ఎవరూకాదు

సమాధానం : (బి)

వివరణ : ప్రశ్నలో అతను అంటే ఫొటోలోని వ్యక్తిగాను, నా అంటే చెప్పుతున్న వ్యక్తి అజయ్‌గాను భావించాలి.
అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు
నా తల్లి భర్త అంటే అజయ్ తల్లికి భర్త అంటే అజయ్ తండ్రి.
నాతల్లి భర్త కుమార్తె అంటే అజయ్ తండ్రికి కుమార్తె అంటే అజయ్‌కు సోదరి
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుడు అంటే అజయ్ సోదరికి ఏకైక సోదరుడు అజయ్‌యే.
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు అంటే అజయ్‌కు కుమారుడు
కాబట్టి ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు కుమారుడు అవుతాడు.

2. అనిల్‌ను పరిచయం చేస్తూ సునీల్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు" అయితే సునీల్‌కు అనిల్ ఏమవుతాడు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) కజిన్

సమాధానం : (డి)

వివరణ : అతను అంటే పరిచయం అవుతున్న వ్యక్తి అనిల్ నా అంటే పరిచయం చేస్తున్న వ్యక్తి సునీల్.
నా తండ్రి తల్లి అంటే సునీల్ తండ్రికి తల్లి అంటే సునీల్‌కు నాయనమ్మ
నా తండ్రి తల్లి ఏకైక కుమార్తె అంటే సునీల్ నాయనమ్మకు కుమార్తె అంటే సునీల్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు అంటే సునీల్‌కు మేనత్త కుమారుడు అంటే కజిన్.
కాబట్టి సునీల్‌కు అనిల్ కజిన్ అవుతాడు.

3. రేడియో వింటున్న ఒక బాలుని చూపిస్తూ అవినాష్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లికి తల్లి కుమారునికి ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు" అయిన అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనల్లుడు బి) మనవడు
సి) సోదరుడు డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే రేడియో వింటున్న బాలుడు. నా అంటే చెపుతున్న వ్యక్తి అవినాష్.
నా తల్లి తల్లి అంటే అవినాష్ తల్లికి తల్లి అంటే అవినాష్ అమ్మమ్మ.
నా తల్లి తల్లి కుమారుడు అంటే అవినాష్ అమ్మమ్మకు కుమారుడు అంటే అవినాష్‌కు మేనమామ.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త అంటే అవినాష్ మేనమామకు ఏకైకసోదరి అనగా అవినాష్ తల్లికి భర్త అనగా అవినాష్‌కు తండ్రి.
నా తల్లికి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు అనగా అవినాష్ తండ్రికి కుమార్తె అనగా అవినాష్‌కు సోదరి.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు అంటే అవినాష్‌కు సోదరి కుమారుడు అంటే అవినాష్‌కు మేనల్లుడు.
అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి మేనల్లుడు అవుతాడు.

4. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిశాంత్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త" అయితే నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) మామయ్య
సి) మేనల్లుడు డి) బావ

సమాధానం : (బి)

వివరణ : అతను అంటే ఫొటోలోని వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిశాంత్.
నా తండ్రి తల్లి అంటే నిశాంత్ తండ్రికి తల్లి అంటే నిశాంత్‌కు నాయనమ్మ.
నా తండ్రి తల్లి భర్త అంటే నిశాంత్ నాయనమ్మకు భర్త అంటే నిశాంత్‌కు తాతగారు.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుడు అంటే నిశాంత్ తాతగారికి ఏకైక కుమారుడు అంటే నిశాంత్‌కు తండ్రి.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి అంటే నిశాంత్ తండ్రికి సోదరి అంటే నిశాంత్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త అంటే నిశాంత్ మేనత్తకు భర్త అంటే నిశాంత్‌కు మామయ్య.
కాబట్టి నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి మామయ్య అవుతాడు.

5. పార్కుకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిరంజన్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త" అయిన పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

సమాధానం : (సి)

వివరణ: అతను అంటే పార్కుకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిరంజన్.
నా తండ్రి అత్త అంటే నిరంజన్ తండ్రికి అత్త అంటే నిరంజన్‌కు అమ్మమ్మ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్ అమ్మమ్మ భర్తకు ఏకైక కుమారుడు" అంటే నిరంజన్ తాతయ్యకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్‌కు మేనమామ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త అంటే నిరంజన్ మేనమామకు ఏకైక సోదరి భర్త" అంటే నిరంజన్ తల్లికి భర్త అంటే నిరంజన్‌కు తండ్రి.
అంటే నిరంజన్‌కు పార్కుకు వెళుతున్న వ్యక్తి తండ్రి ప్రశ్నలో పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు అని ఉంది. పార్కుకి వెళుతున్న వ్యక్తి నిరంజన్‌కు తండ్రి కాబట్టి అతనికి నిరంజన్ 'కుమారుడు' అవుతాడు.

రీజనింగ్

6. సినిమాకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ సుష్మ ఇలా అంటున్నది. "అతను నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు". అయితే సుష్మకు సినిమాకు వెళుతున్న వ్యక్తి ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) బావ డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే సినిమాకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి సుష్మ.
నా తండ్రి అత్త అంటే సుష్మ తండ్రికి అత్త అంటే సుష్మకు అమ్మమ్మ.
నా తండ్రి అత్త ఏకైన కుమార్తె అంటే సుష్మ అమ్మమ్మకు ఏకైక కుమార్తె అంటే సుష్మకు తల్లి.
నా తండ్రి అత్త ఏకైక కుమార్తెకు భర్త అంటే సుష్మ తల్లికి భర్త అంటే సుష్మకు తండ్రి.
నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు అంటే సుష్మ తండ్రికి కుమారుడు అంటే సుష్మకు సోదరుడు అవుతాడు.

7. వేదికపై ఉన్న మహిళను పరిచయం చేస్తూ అనుపమ్ ఇలా అంటున్నాడు, "ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైన కుమారుడు" అయితే అనుపమ్‌కు వేదికపై ఉన్న మహిళ ఏమవుతారు?

ఎ) మేనకోడలు బి) సోదరి
సి) భార్య డి) కుమార్తె

సమాధానం : (సి)

వివరణ : ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ నా అంటే చెపుతున్న వ్యక్తి అనుపమ్.
ఆమె కుమారునికి తండ్రి అంటే ఆమెకు భర్త.
ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైక కుమారుడు.
ఆమెకు భర్త అనుపమ్ తండ్రికి ఏకైక కుమారుడు అంటే అనుపమే
ఆమెకు భర్త అనుపమే. కాబట్టి అనుపమ్‌కు ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ భార్య అవుతుంది.

8. ఒక మహిళను పరిచయం చేస్తూ మోహన్ ఇలా అంటున్నాడు, "ఆమె నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య" అయితే ఆ మహిళకు మోహన్ ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) తాతగారు
సి) భర్త డి) మామగారు

సమాధానం : (డి)

వివరణ: ఆమె అంటే మహిళ. నా అంటే చెపుతున్న వ్యక్తి మోహన్.
నా తండ్రి భార్య అంటే మోహన్ తండ్రికి భార్య అంటూ మోహన్‌కు తల్లి.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుడు అంటే మోహన్ తల్లికి ఏకైక కుమారుడు అంటే మోహనే.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య అంటే మోహన్‌కు భార్య.
నా తండ్రి భార్యకు ఏకైన కుమారుని భార్య కుమారుడు అంటే మోహన్ భార్యకు కుమారుడు అంటే మోహన్ కుమారుడు.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య అంటే మోహన్ కుమారునికి భార్య అంటే మోహన్‌కి కోడలు. మోహన్‌కు ఆమె కోడలు అవుతుంది. ప్రశ్నలో ఆ మహిళకు మోహన్ ఏమవుతారు అని ఉంది. కాబట్టి ఆమెకు మోహన్ మామగారు అవుతారు.

9. విక్రమ్‌ను పరిచయం చేస్తూ ఉష ఇలా అంటున్నది, " అతను నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు" అయితే ఉషకు విక్రమ్ ఏమవుతాడు?

ఎ) కుమారుడు (బి) మేనల్లుడు
సి) అల్లుడు డి) మనుమడు

సమాధానం : (బి)

వివరణ: అతను అంటే విక్రమ్
నా అంటే చెబుతున్న వ్యక్తి
నా సోదరులలో ఒక సోదరుడు అంటే ఉష సోదరులలో ఒక సోదరుడు అంటే ఉషకు సోదరుడే
నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు అంటే ఉషకు సోదరుని కుమారుడు అంటే ఉషకు మేనల్లుడు.

అడ్మిషన్స్

ఎన్‌టిఆర్ హెల్త్ వర్సిటీ

విజయవాడలోని డాక్టర్ ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ పిహెచ్‌డి కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: మోడ్రన్ మెడిసిన్, డెంటల్ సైన్సెస్, ఆయుష్, ఫిజియోథెరపీ, నర్సింగ్, నేచురోపతి, అలైడ్ సైన్సెస్.
అర్హత: సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 20
చిరునామా: Convener, Ph.D. Admissions - 2017-18, Dr. NTR University of Health Sciences, Vijayawada.
వెబ్‌సైట్:http://ntruhs.ap.nic.in/Admissions/2017/phd/PhDNotification2017.htm

ఎఫ్‌టిఐఐ & ఎస్ఆర్ఎఫ్‌టిఐ జెఇటి-2018

కోల్‌కతాలోని ఫిల్మ్ & టెలివిజన్ ఆఫ్ ఇండియా(పుణె), సత్యజిత్‌రే ఫిల్మ్ & టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్(కోల్‌కతా) సంయుక్త ఆధ్వర్యంలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నాయి.

జాయింట్ ఎంట్రెన్స్ టెస్ట్(జెఇటి)-2018
ఫిల్మ్ కోర్సులు
విభాగాలు: డైరెక్షన్ & స్క్రీన్‌ప్లే రైటింగ్, సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & సౌండ్ డిజైన్, ఆర్ట్ డైరెక్షన్ & ప్రొడక్షన్ డిజైన్, యాక్టింగ్, ఫీచర్ ఫిల్మ్ స్క్రీన్‌ప్లే రైటింగ్, ప్రొడక్షన్ - ఫిల్మ్ &టెలివిజన్, యానిమేషన్ సినిమా.
టీవీ కోర్సులు
విభాగాలు: డైరెక్షన్ - ప్రొడక్షన్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా, ఎలక్ట్రానిక్ సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & టెలివిజన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా మేనేజ్‌మెంట్, రైటింగ్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 25
వెబ్‌సైట్: http://www.ftiindia.com/admission.html

Define population and community

Jr. Inter Botany

CHAPTER-13

ECOLOGICAL ADAPTATIONS, SUCCESSION AND ECOLOGICAL SERVICES



Y.Somaprasad Reddy
Senior Faculty

VERY SHORT ANSWER TYPE QUESTIONS [2 MARKS]

1. **Climax stage is achieved quickly in secondary succession as compared to primary succession. Why ?**

Ans. Some soil or sediment is present in secondary succession.

2. **Among bryophytes, lichens and ferns which one is a pioneer species in a xeric succession ?**

Ans. Lichens are pioneer species.

3. **Give any two examples of xerarch succession.**

Ans. Newly cooled larva, bare rock, desert.

4. **Name the type of land plants that can tolerate the salinities of the sea.**

Ans. Halophytes Ex: Rhizophora, Avicenia

5. **Define heliophytes and sciophytes. Name a plant from your locality that is either heliophyte or sciophyte.**

Ans. Plants which grow in direct sunlight are called heliophytes Ex : Tridax, grass Plants which grow in shady places are called sciophytes Ex : Ferns, Mosses

6. **Define population and community.**

Ans. Population : It is a group of similar individuals belonging to the same species found in an area.
Community : It is an assemblage of all the populations (belonging to different species) occurring in an area.

7. **Define communities. Who classified plant communities into hydrophytes, mesophytes and xerophytes ?**

Ans. 1. Community : An assemblage of all populations (belonging to different species) occurring in an area is called community.
2. Warming classified palnt communities into hydrophytes, mesophytes and xerophytes.

8. **Hydrophytes show reduced xylem. Why ?**

Ans. In hydrophytes, the absorption of water takes place through all over the surface of the plant body. So xylem is reduced.

SHORT ANSWER TYPE QUESTIONS [4 MARKS]

1. **What are hydrophytes? Briefly discuss the different kinds of hydrophytes with examples ?**

Ans. Plant growing in water or in very wet conditions are called hydrophytes.
Hydrophytes are 5 types based on the way of developing in water.
1. Free floating hydrophytes : They float freely on water. They have no contact with soil. Ex : Pistia, Lemna, Salvinia.
2. Rooted hydrophytes with floating leaves : Roots of these plants are fixed in mud. Leaves have long petioles and float on water surface. Ex : Nelumbo, Nymphaea and Victoria regia.
3. Submerged suepended hydrophytes : These are not rooted. But they are completely submerged and suspended in water. Ex : Hydrilla, and Utricularia
4. Submerged rooted hydrophytes : They are rooted at the bottom of the pond and remain submerged in water. Ex : Vallisneria
5. Amphibious plants : They live partly in air and partly in water. Ex : , Limnophila, Sagittaria and Typha

2. **Enumerate the morphological adaptations of hydrophytes.**

Ans. Morphological adaptations in hydrophytes :
1) Roots may be absent or poorty developed.
2) In some plants submerged leaves compensate for roots.
3) Root caps are usually absent. However in some amphibious plants which grow in mud, roots are well developed with distinct root caps.
4) In some plants, root caps are replaced by root pockets.
5) Roots, if present, are generally fibrous, adventitious, reduced in length, unbranched or poorly branched.
6) Stem is long, slender and flexible.
7) Leaves are thin, and either long and ribbon - shaped or long and linear or finely dissected.
8) Floating leaves are large and flat with their upper surfaces coated with tax.

3. **List out the anatomical adaptations of hydrophytes.**

Ans. Anatomical Adaptations :
1) Cuticle is totally absent in the submerged parts of the plants. It may be present as very fine film on the surface of parts that are exposed to atmosphere.
2) Thin walled epidermal cells help in absorption and assimilation by having chloroplasts.
3) Stomata are totally absent in submerged forms or non - functioinal as in Potamogeton.
4) The floating leaves of Nelumbo possess stomata only on the upper surface (epistomatous).
5) Mechanical tissues like collenchyma and sclerenchyma are absent, because the plants are not exposed to stress and strain.
6) Water is absorbed through all over the surface of plant body, so the xylem is poorly developed. But phloem is relatively better developed.
7) Aerenchyma present in all parts of all hydrophytes, provides buoyancy.

4. **Write a brief account on classification of xerophytes.**

Ans. Plants growing in water deficient or physiologically dry habitats are called xerophytes. Xerophytes are 3 types based on their morphology, physiology and life cycle pattern.
1. Ephemerals : These are annuals which complete their life cycle within 6 - 8 weeks. They are also called drought evaders or drought escapers. Ex : Tribulus
2. Succulents : These are drought avoiding plants. They absorb large amounts of water during rainy season and store in their parts in the form of mucilage. Those parts become fleshy and succulent. Stored water is used during dry periods.
Eg : (a) Root succulents - Asparagus;
(b) Stem succulents - Opuntia;
(c) Leaf succulents - Bryophyllum, Aloe
3. Non succulents - These are true xerophytes. These are perennial and withstand prolonged period of drought. Eg : Casuarina, Nerium.

5. **Enumerate the morphological adaptations of xerophytes.**

Ans. Morphological adaptations in xerophytes :
1) Roots are long with extensive branching spread over wide areas.
2) Root hairs and root caps are very well developed.
3) Stems are usually covered by hairs and or waxy coatings.
4) Stems are stunted, woody, hard and covered with thick bark.
5) Leaves are very much reduced, small, scale like and some times modified into spines to reduce the rate of transpiration.

6. **Give in detail the anatomical adaptations shown by xerophytes.**

Ans. Anatomical adaptations :
1) Epidermis is covered by thick cuticle to reduce transpiration.
2) Epidermal cells are thick walled and may have silica crystals.
3) Multilayered (multiple) epidermis is present as leaves of Nerium.
4) Leaves and stem of Calotropis consists of waxy coating.
5) Stomata are generally confined to lower epidermis of leaves (hypostomatous) and present in pits (sunken stomata) linked with hairs. Eg : Nerium.
6) Mesophyll in leaves is very well differentiated into palisade and spongy parenchyma.
7) Mechanical tissues are very well developed.
8) Vascular tissues are very well developed.

Scholarship Alert

Lok Sabha Research Fellowships 2018-19

Category: National
Description: To enthuse researchers with the opportunity to undertake research of high standards on parliamentary themes, Lok Sabha Secretariat is offering fellowships for two-years in the same.
Eligibility: The applying candidate should not be less than 25 years and not more than 70 years of age on the last date of application, with post- graduation degree in any social science discipline with outstanding research publications and academic record in any discipline related to parliamentary studies or expert in his or her area of interest.
Prizes & Rewards:INR 10L will be given for writing books and contingency grant of INR 50K for purchase of journals, books, stationaries, travel and other relate expenses. The grant will be given in installments upon satisfactory progress of the project.
Last Date to Apply: January 10, 2018
Application: Applications can be sent online as well as via post to The Director, Lok Sabha Secretariat, Room No. F-121, Parliamentary Library Building, New Delhi-110001.
Short Source URL: http://www.b4s.in/AJ/LSR3

Vel Tech Mahatma Gandhi National Merit Scholarship 2018

Category: National
Description: Students planning to pursue their higher education after class 12who are meritorious and have proven their caliber with academic excellence are invited under this scholarship to avail financial assistance for hassle-free continuation of their studies. The candidate will have to appear in the VTUEEE examination.
Eligibility: Students having cleared class 12 or appearing for the same in the coming examination of 2018 can apply for this scholarship.
Prizes & Rewards: Toppers of PCM and BPC will get 100% tuition fee waiver. Students who secure more than 95% will get 75% waiver in tuition fee, 90-94.9% scorers will get 50% waiver in tuition fee, 80- 89.9% will be given 25% scholarship towards their tuition fee and the ones who score between 70- 79.9% will be eligible for 10% off on tuition fee. Top rank holders will get varying tuition fee waiver based on their position in VTUEEExamination.
Last Date to Apply: January 15, 2018
Application: Application can be submitted online.
Short Source URL: http://www.b4s.in/AJ/VTM1

Humanities and Social Sciences Scholarship, IIT Gandhinagar 2018



Category: National
Description: Indian Institute of Technology, Gandhinagar is accepting applications for scholarships for M.A. in Humanities and Social Sciences. This is offered to provide critical ability to approach the world and its challenges.
Eligibility: Candidate holding graduation degree or waiting for their results of final year from any discipline, but secure 55% or equivalent in GPA or CPI in graduation to be eligible for this scholarship.
Prizes & Rewards: Candidates securing a seat will receive INR 5000 p.m., travel grant of up to INR 60K and hostel accommodation on sharing basis. Candidates belonging to reservation category can also apply based on the guidelines of UGC or Supreme Court of India.
Last Date to Apply: January 15, 2018
Application: Applications can be made online only.
Short Source URL: http://www.b4s.in/AJ/HAS3

Courtesy: www.buddy4study.com



365 రోజుల గిఫ్ట్!



న్యూ ఇయర్ అంటే ... నూతన అనుభవాలు, మరిన్ని విజయాలతో సరికొత్త జీవితాన్ని మనకిచ్చే సంవత్సరం అని అర్థం. కొత్త సంవత్సరం అంటే పిల్లల పండుగ కూడా. అంటే అడగకుండానే లభించే ఈ 'ఏడాది కాలం' అనే విలువైన బహుమానాన్ని ఉపయోగించుకుంటే పిల్లల జీవితం పండుగ అవుతుంది. లేదా మరో ఏడాది దండగ అవుతుంది. అలా కాకూడదంటే కొత్త సంవత్సరం మొదలైన రోజే పిల్లలు మంచి నిర్ణయాలు తీసుకోవాలి. మరికొన్ని మంచి అలవాట్లు చేసుకోవాలి. అవేంటంటే...

కొత్త విషయాలు నేర్చుకోవడం!

పాటలు పాడటం, నచ్చిన ఆటల పోటీల్లో పాల్గొనటం, ఇష్టమైన పుస్తకాలు, వార్తాపత్రికలు చదవటం, చిన్నపాటి వ్యాయామాలు చేయటం ఇలా.. ఏవైనా మీకు నచ్చిన విషయాల మీద సమయం కేటాయించండి. దానికి సంబంధించి నిర్ణయం తీసుకొని పాటించాలి. దీనివల్ల కొత్త సంగతులు తెలుస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు.

చదువుకు ఓటేయండి!

చదువులో మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌ను బాగా నేర్చుకోండి. అలాగే కష్టంగా అనిపించే సబ్జెక్ట్‌ల మీద దృష్టి సారించి, మంచి మార్కులు తెచ్చుకోవడానికి ప్రయత్నించండి. దీనికోసం ఇంట్లో అమ్మ, నాన్న, అక్క, అన్నల సహాయం తీసుకోండి. అయినా ఇబ్బందిగా ఉంటే క్లాస్ టీచర్‌తో మాట్లాడండి. తరగతి పుస్తకాలకు మాత్రమే పరిమితమవకండి. మీకు నచ్చిన పుస్తకాలను ఎంచుకొని చదవండి. స్కూల్లో జరిగే వ్యాసరచన పోటీల్లో పాల్గొనండి.

ఆరోగ్యం జాగ్రత్త!

పిజ్జాలు, బర్గర్లు లాంటి చిరుతిండ్ల వల్ల ఆరోగ్యానికి హాని కలగటమే కాదు. దుబారా ఖర్చు పెరుగుతుంది. చిరుతిండ్లను మానేయాలని బంగా నిర్ణయించుకోండి. ఆరోగ్యంగా ఉంటారు. ఇంట్లో అమ్మ, నానమ్మలు వండిపెట్టిన అటుకులు, మురుకులలాంటి బలవర్ధకమైన , ఆరోగ్యకరమైన చిరుతిళ్లు తినండి. ప్రతిరోజూ వ్యాయామం చేయండి. చెమట పోసేదాక ఆటలాడండి. ఈత కొట్టటం, సైకిల్ తొక్కడం లాంటి పనులు తరుచూ చేయడం వల్ల వ్యాయామంతో పాటు ఆనందం మీ సొంతమవుతుంది.





ప్రకృతికి దగ్గరగా మెలగండి!

విద్యుత్తును పొదుపుగా వాడండి. అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్ల స్విచ్‌లను ఆర్పేయండి. టీవీ చూడటం తగ్గించండి. పాఠశాలకు నడిచివెళ్లండి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. పర్యావరణానికి మేలు చేసినవారవుతారు. అలాగే మొక్కలు పెంచడం, పక్షులు, జంతువులను సాకడం లాంటి పనులు చేయండి. వీటితో స్నేహం వల్ల మీకు మంచి కాలక్షేపంతో పాటు సంతోషం లభిస్తుంది.

ఆనందంగా గడపండి!

ఎప్పుడూ చదువు, క్రమశిక్షణ అంటూ ఉంటే జీవితం బోర్ కొడుతుంది. మార్కులు అప్పటికప్పుడు సంతోషాన్నిస్తాయి. కానీ చిన్నతనంలో స్నేహితులతో కలసి ఆటలాడటం, ఈతకొట్టటం, ఇంట్లోవాళ్లతో కలసి సినిమాల కెళ్లటం, తిరునాళ్లలో తిరగటం లాంటివి ఎంతవయసు వచ్చినా తలుచుకున్నప్పుడల్లా ఆనందాన్ని పంచుతాయి. కాబట్టి వాటిని మిస్సవకండి.

హ్యాపీ న్యూఇయర్! ఆల్ ది బెస్ట్!!

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.గుర్రం

2.horse

3. घोड़ा




సామెతలు

- అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు
- అడిగే వాడికి చెప్పే వాడు లోకువ



—— దారి కనుక్కోండి

రంగులు వేయండి



పొడుపు కథలు

పళ్లున్నా నోరు లేనిది?

తెల్లని పోలీసుకు నల్లని టోపీ

పద్యం

చెప్పులోన రాయి చెవిలోన జోరీగ
కంటిలోని నలుసు కాలిముల్లు
ఇంటిలోని పోరు ఇంతింత గాదయా
విశ్వదాభిరామ వినురవేమ

భావం : చెప్పులో పడిన రాయి, చెవి దగ్గర జోరీగ, కంటిలో పడిన నలుసు, కాలికి గుచ్చుకున్న ముల్లు, ఇంట్లో తగువులు చెప్పలేని బాధ కలిగిస్తాయి.

జంబ్లింగ్‌వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ARYE ▶ ....
2. ESFRH ▶ ....
3. ASTRT ▶ ....
4. PTYAR ▶ ....
5. ENFIDRS ▶ ....

జవాబులు


1. YEAR
2. FRESH
3. START
4. PARTY
5. FRIENDS

సూక్తి


జీవితంలో కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుడు దొరికినప్పుడు కలుగుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణన్

బొమ్మ గీయండి



చుక్కలు కలపండి





లక్ష్మీకళ సినిప్రైడ్ ఎ/సి - మూసాపేట్

BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్

మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్

అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో SARTHAK MOVIES



దేవి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

వెంకటాద్రి 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

CINEPRIDE - మూసాపేట్ 11.30,2.30	T 11.00,2.00,6.00,9.00
PVR FORUM MALL - కూకట్‌పల్లి 11.00 AM	ASIAN - ఉప్పల్ 10.30AM
వెంకటరామ - వరంగల్	తిరుమల (విఆర్‌డిఆర్)
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం	70 ఎంఎం ఎ/సి - సూర్యాపేట
శివ - కరీంనగర్	శకుంతల - కోదాడ

SBK FILM CORPORATION 9550819036 / 9866177475

SUPER HIT...నేడే చూడండి



శ్రీమయూరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్ 11.00,2.30,6.30,9.30
శివపార్వతి - కూకట్‌పల్లి 1130,2.30,6.30,9.30	సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.30,2.30,6.30,9.30

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ - 11.00,5.00,11.00	AMEERPET అమీర్‌పేట్ - 11.15,4.50	శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.30,8.00	Cinetown మియాపూర్ 11.00,2.30,6.00
PVR మాదాపూర్ 11.00,7.45	లియోనియో - శామీర్‌పేట్ 4.30PM	T - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 1115,6.15,9.15	MULTIPLEX BVK L.B.NAGAR ఎల్.బి.నగర్ 10.50,4.30
PVR - బంజారాహిల్స్ 1.00PM	Cinépolis కూకట్‌పల్లి - 1.20,7.35	ASIAN 10.35,1.35,7.35,10.35	ASIAN SHAH ఎ/సి - చింతల్ - 2.30PM
PVR పంజాగుట్ట 1.30,7.20	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 1.20,7.35	ASIAN కూకట్‌పల్లి - 4.20,10.30	ASIAN హన్మకొండ 10.20,1.25,7.20
PVR కూకట్‌పల్లి 11.20,4.20,10.40	Cinépolis ATTAPUR అత్తాపూర్ - 4.40,10.50	ASIAN అత్తాపూర్ - 10.40,1.30,10.35	GEETHA ASIAN నిజామాబాద్ 10.40,4.30
INOX బంజారాహిల్స్ - 11.15,7.50	TIVOLI సికింద్రాబాద్ - 10,45,4.30	ASIAN RADHIKA కాప్రా - 10.30,7.25PM	SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్
INOX కాచిగూడ - 1.15,4.05	Cine Planet కొంపల్లి - 10.40,1.35,7.30	ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 6.15PM	ఎస్2 సినిమాస్ - వరంగల్

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15 PM	శ్రీదేవి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
కుమార్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00	శ్రీనివాస - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
సంతోష్ 35 - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00	సాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00
అంజలి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	యాదగిరి - సంతోష్‌నగర్ 11.00,2.00,6.00,9.00
అంబ - మెహదీపట్నం 11.30,2.30,6.30,9.30	కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15	సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.30,2.30,6.15,9.15	శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15	మెట్రో - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 6.00 PM	
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15	

లక్ష్మణ్ ఎ/సి - వరంగల్	శాంతి ఎ/సి - పాల్వంచ	రామకృష్ణ - నాగర్‌కర్నూల్	అలంకార్ - సూర్యాపేట	వెంకటేశ్వర - తొర్రూర్	వెంకటేశ్వర - నారాయణఖేడ్
కిన్నెరసాని ఎ/సి - ఖమ్మం	గోపాలకృష్ణ - భద్రాచలం	రాఘవేంద్ర - జడ్చర్ల	రామకృష్ణ - నకిరేకల్	వెంకటేశ్వర - బాన్సువాడ	అమర్ - గంగావతి
వెంకటసాయి - కరీంనగర్	లలిత ఎ/సి - ఇల్లందు	అశోక ఎ/సి - కల్వకుర్తి	శ్రీనివాస ఎ/సి - తాండూరు	మెహర్‌రంగా - పసర	వెంకటేశ్వర - మరిపెడ
బాలాజీ - మహబూబ్‌నగర్	సత్యభాస్కర్ - మణుగూరు	లక్ష్మి ఎ/సి - అచ్చంపేట్	భవాని ఎ/సి - పరిగి	ఎస్‌ఎన్‌టి - రాయచూర్	శ్రీనివాస ఎ/సి - కడ్తాల్
వెంకటేశ్వర - నల్గొండ	బాలాజీ ఎ/సి - దమ్మపేట	మహేశ్వరి - నారాయణ్‌పేట్	కృష్ణ కళామందిర్ - జనగాం	శాంభవి - ఖాజిపేట్	వెంకటేశ్వర - అశ్వరావుపేట్
అశోక - నిజామాబాద్	నర్సింహ ఎ/సి - ఎన్కూర్	శ్రీదేవి ఎ/సి - కొత్తకోట	రాంరాజ్ కళామందిర్ - నర్సంపేట్	సత్యనారాయణ - చండూర్	లక్ష్మీశ్రీనివాస - మదిర
సాగర్ డీలక్స్ - మెదక్	బాలాజీ ఎ/సి - సిద్దిపేట	సత్యసాయి - కొల్లాపూర్	ఆనంద్ - భూపాల్‌పల్లి	శ్రీనివాస - మహబూబాబాద్	సాయికృష్ణ - మెట్‌పల్లి
మయూరి - మంచిర్యాల	అనురాగ్ - జహీరాబాద్	వెంకటేశ్వర - ఆమన్‌గల్	అన్నపూర్ణ ఎ/సి - చేల్పూర్	కాకతీయ - పరకాల	సాయిబాబా - హుజూర్‌నగర్
నటరాజ్ - జగిత్యాల	సంతోష్ - రామాయంపేట్	శ్రీమాదవ్ ఎ/సి - ఐజా	భారతీయ - వర్ధన్నపేట	మణికంఠ - చేవెళ్ళ	వెంకట్రామ - అశ్వారావుపేట
లక్ష్మి 70 ఎ/సి - సిరిసిల్లా	పరమేశ్వరి - షాద్‌నగర్	రాఘవేంద్ర - మక్తల్		శ్రీనివాస - నర్సాపూర్	నటరాజ్ - సంగారెడ్డి
హరిహర - జమ్మికుంట	రంగా ఎ/సి - వనపర్తి	రాఘవ - మిర్యాలగూడ			
విశ్వరూప - కొత్తగూడెం	నవరంగ్ ఎ/సి - గద్వాల్	సాయికృష్ణ ఎ/సి - కోదాడ			

ASIAN ENTERPRISES RELEASE

ఆర్డీవో క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



ముగ్గులతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న మహిళలు

మెదక్ అర్బన్, డిసెంబరు 31: మెదక్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి ఆర్డీవో మెంచు నగేష్ కుటుంబ సభ్యులు వేడుకల్లో మునిగితేలారు. మహిళలు రంగురంగుల ముగ్గులతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. అనంతరం ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మెంచు నగేష్ మాట్లాడుతూ, నూతన సంవత్సం ప్రజలు సుఖసంతోషాలతో నిర్వహించుకోవాలని కోరారు.



కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న బేకరీ



మెదక్ పట్టణంలో యువకుల ఉత్సాహం

వాహనాల తనిఖీలో 60 కేసులు

హత్నూర, డిసింబరు 3: మెదక్ జిల్లా హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో హత్నూర పోలీసులు ఆదివారం రాత్రి వాహనాల తనిఖీ నిర్వహించారు. మొత్తం 60కేసులు నమోదు చేయగా, అందులో 10డ్రంకెన్ డ్రైవ్, 50మోటార్ వెహికిల్ యాక్ట్ కేసులున్నాయని జిన్నారం సీఐ వెంకటేశం తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని అయన హెచ్చరించారు.



వాహనాల తనిఖీలో పోలీసులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): వృత్తిపరమైన సమావేశాలలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. పదవులు లభిస్తాయి. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ